01ATP06_01ATP06.qxd 06-08-2023 PM 10:31 Page 1




అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

సోమవారం 07 ఆగస్టు 2023 పేజీలు : 04


# చంద్రబాబు ప్రేరేపణతోనే పుంగనూరులో టీడీపీ రౌడీ మూకల దాడులు

**- అధికారంలో లేకపోతే అలజడులు సృష్టించడం చంద్రబాబుకు వెన్నతోపెట్టిన విద్య**

**-విలేఖరుల సమావేశంలో ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి**

**ఉరవకొండ, ఆగస్టు 6 ప్రభాతవార్త**

పుంగనూరులో ఘర్షణలకు వైఎస్సార్‌సీపీకు ఎలాంటి సంబంధం లేదని, పోలీసులపై టీడీపీ రౌడీ మూకలు దౌర్జన్యానికి పాల్పడ్డారని, చంద్రబాబు ప్రేరేపించిన దాడిలో అనేకమంది పోలీసులు తీవ్రంగా గాయపడ్డారని ఎమ్మె ల్సీ వై.శివరామిరెడ్డి అన్నారు. ఆదివారం ఆయన స్థానిక విలేఖరుల సమావే శంలో మాట్లాడారు. అధికారంలో లేకపోతే రాష్ట్రంలో అలజడులు సృష్టిం చడం, విధ్వంసాన్ని ప్రేరేపించడం, హింసను ప్రోత్స హించడం తద్వా రా ప్రభుత్వంపై నెపం మోపాలనే మనస్తత్వం చంద్రబాబుదని మండి పడ్డారు. పుంగనూరులో చంద్రబాబు రోడ్‌షోకు అనుమతులు లేకపోయి నప్పటికీ కావాలని రౌడీ మూకలను వెనకేసుకొచ్చి విధ్వంసం సృష్టించా డన్నారు. పుంగనూరులో ఘర్షణలకు వైఎస్సార్ సీపీ కార్యకర్తలే కారణమని టీడీపీ అనుకూల మీడియా తప్పుడు ప్రచారం చేస్తోందన్నారు. ఘర్షణ జరిగిన సమయంలో వైఎస్సార్ సీపీ కార్యకర్త ఒక్కరు కూడా లేరన్నారు. పోలీసులపై జరిగిన దాడిని తాను తీవ్రంగా ఖండిస్తు న్నానన్నారు. రాయలసీమ ప్రాంతానికి ద్రోహం చేసిన వ్యక్తి చంద్రబాబేనన్నారు. రాయలసీ మకు మేలు చేస్తున్నాను, కష్టపడి పనిచేశాను అని చంద్రబాబు చెబుతున్నా రని చిత్తూరు జిల్లాలోని తంబళ్లపల్లె, మదనపల్లె, పీలేరు, పుంగనూరు, పలమనేరు, కుప్పం ఇవన్నీ దుర్భిక్ష ప్రాంతాలని ఇలాంటి ప్రాంతాలను సస్యశామలం చేయాలని సీయం



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి

వై.ఎస్.జగన్ రాయలసీమ లిఫ్టు ఇరిగేషన్ ప్రాజెక్టులు తీసుకొచ్చారన్నారు. వీటిలో మోదటి దశ అయిన రాయలసీమ లిఫ్టు కొంత వరకు ముందుకు వెళ్లిందని ఈక్రమంలోనే అందరినీ రెచ్చగొట్టి ఎన్జీటీకు పంపించి దీనిపై చంద్రబాబు స్టే తీసుకొచ్చాడన్నారు. ప్రాజెక్టులపైన స్టే తీసు కువచ్చి ఇవాళ వెళ్లి రాయలసీమకు అన్యాయం జరుగుతోందని చంద్ర బాబు మాట్లాడటం సిగ్గుచేటని ఎమ్మెల్సీ వాపో యారు.

**మంత్రి పెద్దిరెడ్డి గూర్చి మాట్లాడితే తగిన బుద్ధి చెబుతాం :** ఆంధ్రప్రదేశ్ రాజకీయ చరిత్రలో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుటుంబానికి ఉన్న గౌరవం ఏంటో తెలుసుకొని తెలుగుదేశం వారు మాట్లాడాలని అసత్య ప్రేలాపనలు చేస్తే సహించేది లేదని తగిన బుద్ధి చెబుతామని ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి అన్నారు. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆయన కుటుం బం ఎప్పుడూ ప్రజా సేవకే అంకితమైందని నలుగురికి మేలు చేసేందుకే రాజకీయాలలో ఉంటూ ప్రజల మన్ననలు పొందుతున్నారని అలా ంటి మచ్చ లేని వ్యక్తి మీద అరోపణలు చేయడం చంద్రబాబు దిగజా రుడు రాజకీయాలకు నిదర్శనమని చంద్రబాబు ఒకసారి ఆత్మ పరిశీలన చేసుకో వాలన్నారు. పెద్దిరెడ్డి అందరినీ పలుకరిస్తూ, అందరికీ సా యం చేస్తూ ఉన్నారు కాబట్టే ఆయన చుట్టూ ప్రజలంతా ఉంటారని, 40 సంవత్సరాల ఇండస్ట్రీ అని చెప్పుకునే చంద్రబాబు రోడ్‌షోలో ఎంత మంది ఉన్నారో అంద రికీ తెలుసన్నారు. ప్రజలు చంద్రబాబును అసహించుకొం టున్నారని అయి నా సిగ్గులే కుండా అసత్యాలు ప్రచారం చేస్తూ పబ్బం గడుపుకొం టున్నారని ఎమ్మె ల్సీ వై.శివరామిరెడ్డి ఎద్దేవా చేశారు. ఈ సమావేశంలో మార్కెట్ యార్డు మాజీ ఛైర్మెన్ యం. వి.రమణ యాదవ్, విడపనకల్లు మాజీ ఎంపీపీ వి.రమణారెడ్డి, సర్పంచులు రేణుమాకులపల్లి రామాంజినేయులు, జయేం ద్రరెడ్డి, తిరుపాల్ యాదవ్, ఇందిరమ్మ, మాజీ డీసీయంఎస్ ఛైర్మెన్ సోమర జయచంద్రనాయుడు, వైఎస్సార్ సీపీ నాయ కులు తిప్పారెడ్డి, రామ చంద్ర, ఆమి ద్యాల చెన్నారెడ్డి, దబ్బర వెంకటేష్, తిప్పన్న, చిన్నముష్టూరు ఎర్రి స్వామి, దుద్దేకుంట సూరి, పాల్తూరు మాలింగ, డోనేకల్లు రాంబాబు, గురుస్వామి, మల్లికార్జున, ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం జగన్ జేబులు నింపడానికే.. జిల్లేడు బండ ప్రాజెక్టు

**- ప్రాజెక్టు వ్యయాన్ని రెండింతలు ఎలా పెంచారు - ఉమ్మడి జిల్లా టీడీపీ నేతల బృందం ఆగ్రహం**



జిల్లేడు బండ ప్రాజెక్టు పనులు పరిశీలించిన టీడీపీ జిల్లా నేతల బృందం

**ముదిగుబ్బ, ఆగస్టు 6 ప్రభాతవార్త బ్యూరో**

శ్రీ సత్యసాయి జిల్లా ముది గుబ్బ మండలం జిల్లేడు బండ ప్రాజెక్టు రైతుల కోసం నిర్మిం చడం లేదని, అది సీఎం జగన్, ఎమ్మెల్యే కేతిరెడ్డి జేబులు నింపుకు నేందుకే నిర్మిస్తున్నారని ఉమ్మడి జిల్లా టీడీపీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. టీడీపీ అధినేత చంద్ర బాబు ప్రాజెక్టులపై చేపట్టిన యుద్ధభేరి పేరుతో ప్రాజెక్టులు సందర్శన చేపట్టిన కార్యక్రమానికి కొనసాగింపుగా జిల్లా టీడీపీ నేతలు ప్రాజెక్టుల సంద ర్శన చేపట్టారు. టీడీపీ అధినేతచంద్రబాబు కదిరి పర్యటనకు వచ్చిన నేప థ్యంలో జిల్లేడు బండ ముంపు గ్రామ రైతులు వినతిపత్రం అందించారు. దీనిపై స్పందించిన చంద్రబాబు నాయుడు ప్రాజెక్టును క్షేత్రస్థాయిలో పర్యటిం చాలని టీడీపీ నేతల్ని ఆదేశించారు. ఇందులో భాగంగా ఆదివారం ఉమ్మడి జిల్లాకుచెందిన టీడీపీ నేతలు ముదిగుబ్బ మండలంలోని గుడ్డంపల్లి తండా సమీపంలోఉన్న జిల్లేడుబండ రిజర్వాయర్ పనులను పరిశీలంచారు. స్థానికంగా ఉన్న రైతు లు, ముంపు బాధితులు, నిర్వాసితులతో టీడీపీ నేతలు మాట్లాడారు. వారిఇబ్బందులు, అభ్యంత రాలను టీడీపీనేతలు తెలుసుకున్నారు. ధర్మవరం నియోజకవర్గం ఇన్‌చార్జ్ పరిటాలశ్రీరామ్ ఆధ్వర్యంలోజరిగిన ఈ కార్యక్రమంలో టీడీపీ ఉమ్మడి జిల్లాల అధ్యక్షులు కాల్వ శ్రీనివాసులు, పార్థసారధి, మాజీ మంత్రులు పరిటాల సునీత, పల్లె రఘునాథ రెడ్డి, మాజీఎంపి నిమ్మలకిష్టప్ప, కందికుంటవెంకటప్రసాద్, తిప్పేస్వామి, బండారు శ్రావణిశ్రీ, ఉమామహేశ్వరనాయుడు, ఎంఎస్ రాజు, నరసనాయుడు, అంబికా లక్ష్మినారాయణ, రాష్ట్రసాధికార కమిటీల అధ్యక్షులు, ఇతర టీడీపీ ముఖ్య నాయకులు ఈ పర్యటనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా టీడీపీ జిల్లానేతలు మాట్లాడుతూ.. ప్రాజెక్టుల పేరుతో వైసీపీ నేతలు ఎలాదోచుకుం టున్నారో చెప్పేందుకు ఈప్రాజెక్టు ఉదాహరణకు నిలుస్తుందన్నారు. 300 కోట్ల రూపాయలతో నిర్మాణం పూర్త య్యే ఈ ప్రాజెక్టు వ్యయాన్ని రెండింతలు పెంచారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం జగన్‌కు అత్యంత సన్నిహితుడైన తెలంగాణకు చెందిన కాంగ్రెస్ నేత పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి ఈప్రాజెక్టు అప్పజెప్పారన్నారు. అసలు ఈప్రాజెక్టు నిర్వాసితులతో కేతిరెడ్డి కానీ, అధికారులు కానీ ఎప్పుడైనా మాట్లా డారా అని నిలదీశారు. రైతుల నోట్లో మట్టికొట్టి వారికి అన్యాయం చేసి ప్రాజె క్టులు నిర్మిస్తారా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటీవల ఎమ్మెల్యే కేతిరెడ్డి వచ్చి రైతులకు ఎలాంటి మామీ ఇవ్వకుండా కాకమ్మ కబర్లుచెప్పి వెళ్లారన్నారు.



నేతలకు వినతిపత్రం ఇస్తున్న రైతులు

# అట్టహాసంగా సింగిల్ విండో ప్రమాణ స్వీకారం



ప్రమాణ స్వీకారంలో పాల్గొన్న ధర్మవరం ఎమ్మెల్యే

**తాడిమర్రి, ఆగస్టు 6 ప్రభాతవార్త**

తాడిమర్రి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్‌ప్రమాణ స్వీకారంలో ఆదివారం అట్టహాసంగా జరిగింది. తాడిమర్రి సింగిల్ విండో చైర్మన్‌గా దాడితోట గ్రామానికి చెందిన మాజీ సర్పంచు వైటి చంద్రశేఖర్‌రెడ్డిని నియమించడంతో ఆదివారం ప్రమాణ స్వీకారాన్ని కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ధర్మవరం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి, డిసిఎంఎస్ చైర్మన్ చంద్రశేఖర్‌రెడ్డిలు హాజరయ్యారు. హై స్కూల్ నుంచి దాదాపు 500 మందికిపైగా అభిమానులు తరలి రావడంతో ఊరేగింపుగా సింగిల్ విండో కార్యాలయానికి చేరుకున్నారు. అంతకు మునుపు ధర్మవరం ఎమ్మెల్యే తాడిమర్రికి చేరుకోగానే కార్యకర్తలు, నాయకులు పూలమాలలు వేసి శాలువాలు కప్పి స్వాగతం పలికారు. బాణాసంచాలు పేల్చుతూ డబ్బులు వాయిస్తూ సింగిల్ విండో కార్యాలయానికి వెళ్లారు. దారి పొడవునా అభిమానులు పూలమాలలతో సత్కరించారు. కార్యాలయంలో జరిగిన ప్రమాణ స్వీకారంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వైటి.చంద్రశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో రైతులందరికీ మంచి జరగాలని రైతు సంఘాన్ని అభివృద్ధి వైపు నడిపించడానికి కార్యాలయ సిబ్బంది, వైటి చంద్రశేఖర్‌రెడ్డి విచ్చేయాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన అభిమానులు పలు గ్రామాల నుంచి నాయకులు పాల్గొన్నారు. డిసిఎంఎస్ చైర్మన్ ఇంటి వద్ద దాదాపు 1000 మందికి భోజన సదుపాయాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తాడిమర్రి ఎస్ఐ లక్ష్మినారాయణ, పోలీసు బందోబస్తు నిర్వహించారు.

# పెన్నహోబిళంలో కనువిందు చేస్తున్న జలపాతాలు..!!

**- ఎంపీఆర్‌కు నీటి విడుదలతో స్వల్పంగా పర్యాటకుల తాకిడి - ఆహ్లాదపరుస్తున్న తుంగభద్ర జలపాతాల సోయగాలు**



పెన్నహోబిళంలో కల్వర్టుపై నుండి క్రిందకు దుముకుతున్న నీరు

**ఉరవకొండ, ఆగస్టు 6 ప్రభాతవార్త**

ఉరవకొండ మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిళం పరిసరాల్లో జలపాతాలు కనువిందు చేస్తున్నాయి. గతనెల 26న తుంగభద్ర జలాశయం నుంచి హెచ్ఎల్‌సీ కాలువకు నీటిని విడుదల జరుగగా ఆదివారం రాష్ట్ర సరిహద్దు బొమ్మనహాల్ 105వ కిలో మీటరువద్ద కాలువకు 1,176 క్యూసెక్కుల నీరు వస్తుండగా మోపిడి లింక్ ఛానల్ నుండి ఎంపీఆర్‌కు 400 కూ ్యసెక్కులు, పీఏబీఆర్‌కు 282 క్యూసెక్కుల నీరు వెళుతోంది. తాగునీటి అవసరాల కోసం హెచ్ఎల్‌సీ నీటిని విడుదల చేస్తుండగా క్షే త్రం గుండా ఎంపీఆర్ కాలువ నిండుగా ప్రవహిస్తూ పర్యాటకులను ఆకర్షిస్తోంది. ఆనకట్టపై నుండి క్రిందకు దుమికే నీరు చూపరులను కట్టిపడేస్తోంది. వివిద ప్రాంతాలకు చెందిన పర్యాటకులు ఇక్కడికివచ్చి జలపాతాలవద్ద హాయిగా గడిపుతున్నారు. కొండమీదగల శ్రీ లక్ష్మినరసింహస్వామివారిని, కొండక్రింద గల శ్రీ ఉద్భవలక్ష్మి అమ్మవారి ఆలయాలను, ప్రధాన ఆలయం ముందుగల శ్రీ ఉగ్రనరసింహస్వామి, ప్రహల్లాదుడు, హిరణ్యకసిపుడు విగ్రహాలను దర్శించుకొంటున్నారు. పెన్నహోబిళానికి సమీపంలోని యేటి గంగమ్మ దేవాలయంను సందర్శించి అక్కడ నీటి ప్రవాహంలోనూ హాయిగా గడుపుతున్నారు. నీటి ప్రవాహాల్లోకి దిగి సెల్ఫీలు తీసుకొంటూ పర్యాటకులు ప్రమాదాలకు గురికాకుండా ఆయన అధికారులు చర్యలు చేపట్టి సిబ్బంది పర్యవేక్షణ ఏర్పాటు చేయాల్సి ఉంది. ఉరవకొండ మండల కేంద్రానికి కేవలం 11.5 కిలో మీటర్ల దూరంలో, జిల్లా కేంద్రం నుండి 42 కిలో మీటర్ల దూరంలోనున్న పెన్నహోబిళ క్షేత్రం పర్యాటకులు, భక్తులకు అహల్లాదాన్ని, ఆనందాన్ని పంచుతుండటం విశేషం.



ఆకట్టుకునే శ్రీ ఉగ్రనరసింహుడు, హిరణ్యకసిపుడు, ప్రహల్లాదుని విగ్రహాలు

# సాగునీటి ప్రాజెక్టులపై మాట్లాడే అర్హత టిడిపికి లేదు

**- పుంగనూరులో జరిగిన ఘటనకు చంద్రబాబు నాయుడే బాధ్యుడు**

**- మీడియా సమావేశంలో ధ్వజమెత్తిన ఎమ్మెల్యే డా.పి.వి.సిద్ధారెడ్డి**

**కదిరి, ఆగస్టు 6 ప్రభాతవార్త**

సాగునీటి ప్రాజెక్టుల సందర్శన పేరుతో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్ర బాబునాయుడు హింసను ప్రేరేపిస్తున్నారని, ఎమ్మెల్యే డా.పివి. సిద్దారెడ్డి తీవ్ర స్థాయిలో జధ్వజెత్తారు. ఆదివారం పట్టణంలోని ఆయన కార్యాలయం లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. అధికారంలో ఉన్నప్పుడు చంద్రబాబు సాగునీటిప్రాజెక్టులను గాలికి వదిలేసి ప్రస్తుతం వైకా పా ప్రభుత్వంపై లేని పోని ఆరోపణలుచేస్తూ అరాచకాలకు పాల్పడు తు న్నారని విమర్శలు గుప్పించారు. సాగునీటి ప్రాజెక్టులపైన మాట్లాడే అర్హత చంద్రబాబుకు లేదన్నారు. వ్యవసాయాన్ని తప్పుబట్టిన ఈ పెద్ద మనిషి రై తుల గురించి, సాగునీటి ప్రాజెక్టుల గురించి మాట్లాడటం విడ్డూరమన్నారు. 14 సంవత్సరాలుగా ముఖ్యమంత్రిగా పని చేసి 40 సంవత్సరాలు ఇండస్ట్రీ అని చెప్పుకునే చంద్రబాబు బాధ్యతా రహితంగా మాట్లాడుతూ.. ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. హింసను ప్రేరేపించే విధంగా విద్వే శాలను రెచ్చగొట్టి, లా అండ్ ఆర్డర్ ప్రాబ్లంను రాష్ట్రంలో సృష్టిస్తున్నారని తెలిపారు. పుంగనూరులో జరిగిన ఘటనకు పూర్తి బాధ్యుడు చంద్ర బాబు నాయుడు అన్నారు. 50 మంది పోలీసులపైన విచక్షణ రహితంగా రాళ్లతో దాడులకు ప్రోత్సహించే విధంగా టీడీపీ కార్య కర్తలను రెచ్చ గొట్టడం ఎంత వరకు న వ ం జ స వ ం ని ప్రశ్నించారు. చంద్రబాబు అధికారంకోసం ఏ స్థాయి కైనా దిగజారి పోతారని దుయ్యబట్టా రు. మాట్లాడిన ప్రతి బహిరంగ సమావేశాల్లో ఇష్టాను సారంగా వైకాపా ప్రభుత్వంపై బురదజల్లే కార్యక్రమాలు చేస్తున్నారని వీటిని ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరన్నారు. కదిరి పట్టణంలో వైకాపా ఫ్లెక్సీలను తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తొలగించారని తెలి పారు. పోలీసులు పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి చర్యలు తీసుకో వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతి నిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే డా.పివి.సిద్దారెడ్డి

# ఆర్డిటీ స్టాఫ్ క్రికెట్ టోర్నమెంట్



మ్యాన్ అఫ్ ద మ్యాచ్ అవార్డును అందుకుంటున్న దృశ్యం





**అనంతపురం,క్లాక్‌టవర్ ఆగస్టు 6,ప్రభాతవార్త:**

అనంతపురం స్పోర్ట్స్ అ ఆడమీలో ఆదివారం ఆర్డిటీ స్టాఫ్ క్రికెట్ టోర్నమెంట్ 4వ రౌండ్ మ్యా చ్‌లను పుట్టపర్తి జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు,హౌసింగ్ డీఈ కృష్ణారావు,ఆర్డిటీ ఆరంచ, టోర్నమెంట్ నిర్వకులు బి.వై.నాగప్ప, పి.గంగప్ప, ఏడిసిప కార్యదర్శి కె.మధు ఆచారి,కోచ్‌లు పాల్గొని మ్యాచ్‌లను ప్రారంభి ంచారు.యుగంధర్ ఆల్‌రౌండ్ షోతో స్పోర్ట్స్ టీమ్ గెలచింది.ఆర్డిటీ స్పోర్ట్స్ టీమ్ వర్సస్ మెయింటెనెన్స్ సిబ్బందిమద్య మ్యాచ్ జరిగింది. టాస్ గెలచిన మెయింటెనెన్స్ సిబ్బంది బ్యాటింగ్ ఎంచుకున్నారు.20 ఓవర్లలో 9 వికెట్లకు 95 పరుగులు చేశారు.క్రీడా జట్టు 7.2 ఓవర్లలో ఒక వికెట్ కోల్పోయి 96 పరుగులు చేశారు. ఎ.యుగంధర్ రెడ్డి 28 బంతుల్లో 60 పరుగులు నాటౌట్‌గా నిలచారు.క్రీడా జట్టు 9 వికెట్ల తెడాతో విజయం సాధించింది. ఎ.యు గంధర్‌రెడ్డి మ్యాన్ అఫ్‌ద మ్యాచ్‌అవార్డును ఆరంచ ప్రదానం చేశారు. బి.గ్రౌండ్‌లో డిఐడి సెక్టార్‌వర్సస్ బత్తలపల్లి అసుపత్రి మద్య మ్యాచ్ జరిగింది.టాస్ గెలచి డిఐడి బ్యాటింగ్ ఎంచుకుంది. డిఐడి 20 ఓవర్టలో 8వికెట్లు కోల్పోయి 137 పరుగులు చేశారు. బత్తలపల్లి హాస్పిటల్ 19.4 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 138 పరుగులు చేశారు.బత్తలపల్లి జట్టు 5 వికెట్ల తెడాతో గెలచింది.మ్యాన్ అఫ్ ద మ్యాచ్ ఆవార్డును పవన్ రాహులకు మెయింటెనెన్స్ డైరెక్టర్ దాదా అందజేశారు. బి.గ్రౌండ్‌లో స్కైరైడర్స్ వర్సస్ కళ్యాణదుర్గం మద్య మ్యాచ్ జరిగింది.టాస్ గెలచి స్కైరైడర్స్ బ్యా టింగ్ ఎంచుకుంది. స్కైరైడర్స్ 20 ఓవర్టలో 3 వికెట్లు కోల్పోయి 146 పరుగులు చేశారు. కళ్యాణదుర్గం 13.2 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి 150 పరుగులు చేశారు. కళ్యాణదుర్గం జట్టు 7 వికెట్ల తెడాతో గెలచింది.మ్యాన్ అఫ్ ద మ్యాచ్ ఆవార్డును వి.అశోక్‌కు పుట్టపర్తి జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు అందజేశారు. అనంతపురం గ్రౌండ్‌లో బత్తలపల్లి రీజియన్ వర్సస్ శ్రీశైలం రీజియన్ తెలంగాణ మద్య మ్యాచ్ జరిగింది.టాస్ గెలచి బత్తలపల్లి బ్యాటింగ్ ఎంచుకుంది. బత్తలపల్లి 19 ఓవర్టలో 10 వికెట్లు కోల్పోయి 108 పరుగులు చేశారు. శ్రీశైలం టీఎస్ 18 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 109 పరుగులు చేశారు. శ్రీశైలం టీఎస్ జట్టు 5 వికెట్ల తెడాతో గెలచింది.మ్యాన్ అఫ్ ద మ్యాచ్ ఆవార్డును రాజేష్‌కు ఆర్డిటీ డైరెక్టర్ రాజశేఖర్ అందజేశారు.వచ్చే వారం మ్యాచ్‌లు కోన సాగుతాయి.

# మాజీ మంత్రి శైలజనాథ్ సుడిగాలి పర్యటన



గ్రామాల్లో పర్యటిస్తున్న శైలజనాథ్

**బుక్కరాయసముద్రం, ఆగస్టు 6 ప్రబాతవార్త**

మాజి మంత్రి డాక్టర్ శైలజనాథ్ అంటే శింగనమల నియోజకవర్గంలో ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకొన్నా రు.నియోజకవర్గం నుండి గెలు పొంది ప్రభుత్వవిఫ్,మంత్రిగ పనిచే శారు.అప్పటి నుండి తన అనుచర వర్గాన్ని ఏర్పాటు చేసుకున్నారు. ఆది వారం బుక్కరాయసముద్రం మండలంలో సుడిగాలి పర్యటన చేశారు. మండ లంలోని జంతులూరు,నీలాంపల్లి, చెదుళ్ళ, రోటరీపురం,గ్రామాల్లో పర్యటించి తన అనుచరులను నాయకులను కార్యకర్త లను,అభిమానులను ఆప్యాంగా పలకరించి వారి అభిప్రాయాలను తెలు సుకుంటుంన్నారు. శైలజనాథ్ బుక్క రాయసముద్రం మండలంతో పాటు గార్లదిన్నె, శింగన మల,నార్పల మండ లాలోన్ల పర్యటిస్తున్నారు. సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లో కీలకమైన నిర్ణయాలు తీసుకుంటారని రాజకీయ విశ్లేషకుల ద్వార తెలుస్తుంది.

02ATP27_02ATP27.qxd 06-08-2023 PM 10:30 Page 1



# అన్ని వర్గాల ప్రజలను మోసం చేస్తున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డి



మినీ మ్యానిఫెస్టో కరపత్రాలను అందిస్తున్న దృశ్యం

**కణేకల్లు,ఆగస్టు 6,ప్రభాతవార్త:**
రాష్ట్ర ముఖ్య మంత్రి జగన్మోహ న్‌రెడ్డి అన్ని వర్గాల ప్రజలను మోసం చేస్తున్నారని రాయ దుర్గం నియోజక వర్గ మహిళా అధ్యక్షురాలు బండి భారతి అన్నారు.మండల పరిధిలోరి మాల్యం గ్రామంలో మహాశక్తి కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి మినీ మ్యానిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ వైసీపీ సర్కార్ గోరంత సంక్షేమ పథకాలను అందిస్తూ కొండంత ప్రచారం చేస్తోందన్నారు.అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు సక్రమంగా అందడం లేదన్నారు.చంద్ర బాబు పాలనతోనే అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు సకాలంలో అందుతాయని ముక్తకంఠంతో తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ లాలేప్ప,పట్టణ అధ్యక్షులు పసుపులేటి నాగరాజు,కణేకల్లు మేజర్ గ్రామపంచాయతీ మాజీ ఉప సర్పంచ్ ఆనంద్ రాజు,పాలిల్ యువరాజు,వన్నూరస్వామి,వడ్డే క్రిష్టప్ప, కురుబ ప్రశాంతి,సుమలద,ఉమ,సుశీల,అశ్వని,శరబన గౌడ్, యాలపుల వెంకటేషులు,చాంద్,యువత నాగరాజు,బాయినేని నవీన్,నాగరాజు,దాసరి సత్తి,ప్రహ్లాద,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంఘం ఆధ్వర్యంలో ఛలో విజయవాడ కార్యక్రమం

**శెట్టూరు, ఆగస్టు 6 ప్రభాతవార్త :**



నాయకులకు నోటీసులు ఇస్తున్న దృశ్యం

రైతు సంఘం ఆధ్వర్యంలో ఛలో విజయవాడ కార్యక్రమం లోభాగంగా ఆదివారం ముందుస్తుగా పోలీసులు నోటీసులుజారీ చేశారు. ఈ సందర్భంగా సిపి జిల్లాకౌన్సిల్ సభ్యులు మహాదేవ మాట్లాడుతూ.. రైతు సమస్యల పైన పోరాటం చేయడానికి ఛలో విజయవాడ కార్యక్రమానికి పిలుపు ఇస్తే ముందస్తుగా పోలీసులు నోటీసులిచ్చి మీరు ధర్నాకు పోవడానికి అనుమతి లేదని రైతాంగ 'సమస్యలపైనపోవడం చేయడానికి రైతాంగ సమస్యలు పరిష్కారం కోసం విజయవాడలో జరుగు మహాధర్నాకు పోకూడదని చెప్పి నోటీసులు ఇవ్వడం ఎంత వరకు సమంజసం అని పోలీస్ వారిని ప్రభుత్వాన్ని సిపిఐ నేతగా డిమాండ్ చేస్తున్నామన్నారు. మీరు రైతులకు మంచి చేయడం చేతకాక బడా కార్పోరేట్ వ్యక్తులకు కార్పోరేట్ కంపెనీలకు వత్తాసు పలికి ఇవాళ రైతులకు మీరు ఇబ్బంది పెడుతుంటే చూసూత ఊరుకునేది లేదన్నారు. ఈ సందర్భంగాపోలీస్ వారికి ప్రభుత్వానికి హెచ్చరించారు.

# గద్దర్ మృతి విప్లవోద్యమానికి తీరని లోటు

- ఎస్సీ,ఎస్టీ జేఏసి కంబదూరు మండల అధ్యక్షుడు డాబా రమేష్

**కంబదూరు,ఆగస్టు 6,ప్రభాతవార్త:**
ప్రజా కవి,గాయకుడు,బడుగు బడహీన వర్గాల విప్లవ స్ఫూర్తి గద్దర్ కన్నుమూశారు.గుండెపోటుతో హైదరాబాద్ అపోలో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం తుదిశ్వాస విడిచారు.గద్దర్ మృతి పై ఎస్సీ,ఎస్టీ జేఏసి దళిత గిరిజన సంఘాల కంబదూరు మండల అధ్యక్షులు డాబా రమేష్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.ఆయన నిరంతరం సామాజిక న్యాయం కోసమే బ్రతికారన్నారు.గద్దర్ పాట సామాజిక సంస్కరణల పాట అని పేర్కొన్నారు.ఆయన కుటుంబ సభ్యులకు భగవంతుడు మనో ధైర్యాన్ని నింపాలని ఆకాంక్షించారు.

## మారణ హోమాన్ని తలపిస్తున్న మణిపూర్

- ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే మహిళలకు రక్షణ కరువైంది

**బొమ్మనహాళ్, ఆగస్టు 6 ప్రభాతవార్త :**
మండలపరిదిలోని కొంతమంది లౌకికవాదులు మణిపూర్‌లో జరుగుతున్న సంఘటనలపై ఆవేదన వ్యక్తం చేశారు. మణిపూర్‌లో గత రెండు మాసాల క్రితం మానవమృగాలుగా తయారై భరత మాత బిడ్డలు అయిన మహిళలను నీచాతి నీచంగా వ్యవహరించి జరుగుతున్న మారణ హోమంపై ఆవేదన వ్యక్తం చేశారు. భారతదేశంలో స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి నేటి వరకు ఇలాంటి సంఘటనలు జరగలేదని ఇలాంటి నీచానికి పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుని శిక్షిచాలని వారు డిమాండ్ చేశారు. కొంత మంది శ్వార్థపరులు వారి స్వలాభం కోసం మహిళా లోకానికి మచ్చ లాంటి దుశ్చర్యలు చేసే వారు ఎంతటి వారైనా ఏ పార్టీ నాయకులైనా కఠినంగా శిక్షించాలని లౌకికవాదులు కోరారు. భారతదేశం ప్రజా స్వామ్యాన్ని కించపరుస్తున్నా ఇలాంటి దుండగులను సమాజం నుంచి ఏరిపారేస్తే మరొకరి చట్టం పట్ల భయం, గౌరవం, వచ్చేలా శిక్షించాలని వారు కోరారు.

# మూగ బోయిన ప్రజా గాయకుని గొంతు

**బొమ్మనహాళ్, ఆగస్టు 6 ప్రభాతవార్త :**
మండల కేంద్రంలోని ఎంపిడిఓ ఆవరణంలో ప్రజా గాయకుడు గద్దర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గద్దర్ అభిమానులు చెన్నయ్య, ఓబులేసు, రాముడులు మాట్లాడుతూ.. పేదల పక్షపాతి, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ప్రజా గాయకుడు గద్దర్ మన మధ్య లేకపోయినా పేదల హృదయాల్లో గూడు కట్టుకున్న మహానాయకుడు ఎక్కడ పేదలకు అన్యాయం జరిగితే అక్కడ ప్రత్యక్షమై ప్రభుత్వాన్ని విమర్శిస్తూ ప్రజలను చైతన్య వంతులను చేస్తూ తన పాటలతో ఉద్యమానికి ఊపిరి పోసేవాడని వారు కొనియాడారు. నిరాడంబరుడు, నిశ్వార్థపరుడు ప్రజల కోసం తన జీవితాన్ని అంకితం చేసి ప్రజలతో కలిసి ప్రజల్లో జీవిస్తూ అమరుడయ్యారని వారు కొనియాడారు.

# కాంగ్రెస్ అభిమానుల హర్షం

**బొమ్మనహాళ్, ఆగస్టు 6 ప్రభాతవార్త :**
మండలంలోని కాంగ్రెస్‌పార్టీ నాయకులు, అభిమానులు ఆదివారం హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాహుల్ గాంధీపై బిజెపి ప్రభుత్వం నమోదు చేసిన కేసులో బెయిల్ మంజూరు కావడంపై వారు హర్షం వ్యక్తం చేశారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ కుంభ కోణాలపై మోడీ పేరుగల వారు నేరాలకు పాల్పడుతున్నారని, రాహుల్ గాంధీ అన్న మాటలపై కేసు నమోదైంది. దీనిపై కోర్టులో కేంద్రానికి అనుకూలం రావడం పాఠకులకు తెలిసిందే. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని పార్లమెంట్ సభ్యత్వం రద్దు చేయడం సమంజసం కాదని, రాహుల్ గాంధీ కోర్టును ఆశ్రయించారు. ప్రతిపక్షాలను దెబ్బతీయాలనుకుంటే న్యాయ దేవత సహకరించిందని వారు హర్షం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలపైన, ప్రతిపక్షాలపైన చేస్తున్న ఆరోపణలు సైతం న్యాయదేవత గెలిచిందని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో సంజీవరెడ్డి, సుంకన్న, అల్తాఫ్‌హుస్సేన్, ముగ్బిల్, బాషా, మస్తాన్, సుబహాన్ తదితరులు పాల్గొన్నారు.

# రాయదుర్గంలో వరుస చోరీలు

- ఆలయాలే టార్గెట్? - ఉద్దేహాళ్ సినిమా హాల్‌లో చోరీ
- దొంగలు పోలీసులకు సవాల్ విసురుతున్నారా?



సిసి కెమెకాల డివిఆర్‌ను ధ్వంసం చేసిన దృశ్యం

**రాయదుర్గం,ఆగస్టు 6,ప్రభాతవార్త:**
రాయదుర్గం నియోజకవర్గం పరిధిలో వరుస చోరీలు జరుగుతున్నందున జనాలు బెంబేలెత్తిపోతున్నారు.దొంగల బెడద పోలీసులకు సవాల్‌గా మారిందనే చెప్పాలి.ఆలయాలే టార్గెట్‌గా నెల వ్యవదిలో మూడు ఆలయాల్లో,బొమ్మనహాల్ మండలంలోని ఉద్దేహాళ్ గ్రామంలోని సినిమా హాల్‌లో చోరీలు జరిగాయి. మేచ్చిరి ఆంజనేయస్వామి దేవాలయంలోను చోరీ జరిగింది.తాజాగా నిన్న రాత్రి రాయమండల పరిధిలోని రెండు ఆలయాల్లో చోరీ జరిగింది.మల్లాపురం చౌడేశ్వరి దేవి ఆలయంలో హుండీ మరియు సిసి కెమెరాలు డివిఆర్‌ను ధ్వంసం చేసిన దేండగులు.చదం గ్రామం ఆంజనేయస్వామి ఆలయంలో హుండి పగలగొట్టి ఎత్తుకెళ్లిన దుండగులు.మల్లాపురం గ్రామంలో అమ్మవారి గుడి గ్రిల్స్ దుండగులు విరగ్గొట్టారు.గుడిలోని హుండి పగలగొట్టి నగదును ఎత్తుకెళ్లారు.ఉదయం ఆలయం శుభ్రం చేయడాన్కిఇ వెళ్లిన ఆలయ సిబ్బంది చోరీ జరిగిన విషయాన్ని గమనించి పోలీసులకు సమాచారం అందించారు. అమ్మవారి గుడి తాళాలు విరగ్గొట్టి హుండి,సిసి కెమెరాల డివిఆర్ ఒకే రోజు రెండు గుడుల్లో చోరీ జరగడం స్థానికంగా చర్చపీయాంశంగా మారింది.మొత్తంగా ఆలయాలె టార్గెట్‌గా వరుసగా మండల కేంద్రంలో జరుగుతున్నాయని చోరీలతో స్థానికులు బెంబేలెత్తి పోతున్నారు.గ్రామాల చివరిలోని దేవాలయాలు,సినిమా హాల్‌ను టార్గెట్ చేసి చోరీలకు పాల్పడ్డారు.చోరీలకు పాల్పడుతున్న వారిని పోలీసులు వెంటనే పట్టుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# శిరిడి సాయిబాబా దేవాలయ నిర్మాణానికి 50వేల విరాళం అందజేసిన సుబ్బారెడ్డి



విరాళం అందజేస్తున్న దృశ్యం

**గోరంట్ల,ఆగస్టు 6,ప్రభాతవార్త:**
పట్టణంలోని శిరిడి సాయి కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న శిరిడి సాయి బాబా దేవాలయానికి మండలపల్లి పంచాయతీ జౌకలదిన్నే గ్రామానికి చెందిన ఏపీ ఎన్జీఓ మాజీ ఉపాధ్యక్షులు సుబ్బారెడ్డి,కుమారి దంపతుల చేతుల మీదుగా ఆదివారం ఆలయ కమిటీ సభ్యులకు రూ.50 వేల నగదును అందజేశారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు సుబ్బారెడ్డి,కుమారి దంపతులకు శిరిడి సాయి బాబా ఆశిస్సులు ఎల్లవేళలా ఉండాలని వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

- రిజ్వాన్ భాషాకు పర్యావరణ మిత్ర అవార్డు



అవార్డు అందుకుంటున్న దృశ్యం

**ధర్మవరం.ఆగస్టు 6,ప్రభాతవార్త:**
పర్యావరణాన్ని పరిరక్షించడం అందరి బాధ్యతని సత్యసాయి జిల్లా రచయితల సంఘం ఉమర్ షారుఖ్ ఖాన్ పేర్కొన్నారు.ఆదివారం హిందూపురంలో పర్యావరణ మిత్ర స్ఫూర్తి పురస్కారాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో ధర్మవరం విశ్వభారతి స్కూల్ అధినేత రిజ్వాన్ భాషాకు ఉత్తమ పర్యావరణ మిత్ర అవార్డు అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు విద్యాసంస్థలు ఎన్నో సంవత్సరాలుగా కృషి చేస్తున్నాయన్నారు.ఈ అవార్డు తీసుకోన్న తర్వత నాపై మరింత బాధ్యత పురిగిందని ఆయన తెలిపారు.

# బస్టాండ్ ఆవరణంలో స్థల వివాదం

**రొద్దం,ఆగస్టు 6,ప్రభాతవార్త:**
మండల కేంద్రంలోని కొద్దం బస్టాండ్ ఆవరణం చావడిలో కొత్తగా గోడలు నిర్మించడానికి ఇటుకలను చేర్చడంతో వివాధం చోటుచేసుకుంది,వివరాల్లోకెళ్తె దాదాపు 25 సంవత్సరాలుగా రొద్దం గ్రామానికి సంబంధియైన చావడిలో వినాయకుని పండుగకు విగ్రహాన్ని ఏర్పాటు చేశారు.మొహరం పండుగ అక్కడే జరుపుకుంటారు.అంతేకాకుండా సొరణినిక జానపద సోషల్ డ్రామాలు కూడా అక్కడే ఏర్పాటు చేసుకోని గ్రామస్తులందరు ఒక చోట కలుస్తారు.ప్రయాణికులు కూర్చోవడానికి ఇతర ప్రదేశాల వారు చివడిలోనే సేద తీరుతారు.మునుపెన్నడు లేని విధంగా ఈరోజు కొత్తగాగోడలు ఏర్పాటు చేయడమెంటని ఎంపీపీ చంద్రశేఖర్ మీద గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఎస్ఐ నాగస్వామి అక్కడికి చేరుకోని గ్రామస్తులకు,వైసీపీ నాయకులకు సర్దిచెప్పి పంపించేశారు,సోమవారం గ్రామ సభ ఏర్పాటు చేసి తీర్మాణాన్ని ప్రవేశపెడతామని తెలియజేశాడు.ఎలాగైన ఆస్థలంలో ఏ నిర్మాణాలు జరగకూడదని గ్రామస్తులు చర్చించుకుంటున్నారు.పీర్లను భద్రపరచుకోవాలంటే పంచాయతీ రూములలో లేకపోతే వారికి అనుకూలంగా ఉండే ప్రదేశాల్లో ఏర్పాటు చేసుకోవాలని గ్రామస్తులు తెలియజేశారు.గ్రామ పెద్దలు ఈ విషయంపై మునుపెన్నడూ లేనిది ఇప్పుడు కొత్తగా ఏంటనే ఇంలాంటి వివాధాలు గ్రామానికి మంచిది కాదని హితవు పలికారు.



గ్రామస్తులకు సర్ది చెబుతున్న ఎస్ఐ నాగస్వామి

# లౌకిక వాదం అమలు కాంగ్రెస్‌తోనే సాధ్యం

-రాహుల్‌పై కేసులో సుప్రీం స్టే విధించడం హర్షణీయం



సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీనాయకులు

**పుట్టపర్తిటౌన్, ఆగస్టు 06, ప్రభాతవార్త**
దేశంలో లౌకిక వాదం అమలు చేయడం కాంగ్రెస్‌తోనే సాధ్యమౌతుందని ఆ పార్టీ ఎమ్మెల్యే నాగరాజారెడ్డి, ఎఐసిసి సభ్యుడు కోటాసత్యంలు పేర్కొన్నారు. ఆదివారం పుట్టపర్తిలో వారు విలేకరులతో మాటాల్డఉతూ, రాహుల్ గాంధీ కేసుపై సుప్రీం కోర్టు స్టే విధించడం హర్షణీయమని, బిజెపి కేంద్ర ప్రభుత్వం కక్షకట్టి రాహుల్‌పై కేసు పెట్టిందన్నారు. న్యాయవ్యవస్థలు ఉండబట్టే ఇంకాన్యాయం జరుగుతోందని, మణిపూర్‌లో ఆ రాష్ట్ర ప్రభుత్వం అక్కడ జరుగుతున్న మారణహోమంపై పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అక్కడ విలువైన భూములు కల్గిన గిరిజనులను హింసాత్మక సంఘటనల ద్వారా భయభ్రాంతులనుచేస్తూ ఆ భూములను బడా పారిశ్రామిక వేత్తలు, కార్పొరేటర్లకు కట్టబెట్టేందుకు కుట్ర జరుగుతోందన్నారు. ఆ సంఘటనలో 140 మంది మైనారిటీ వర్గాలు చనిపోయారని, 60 వేల మందికిపైగా గాయాలపాలయ్యారని, 2 వలే కుటుంబాలు ఆ ప్రాంతాలు వదిలి వెళ్ళిపోయారన్నారు. మహిళలను నగ్నంగా ఊరేగించిన దేశ ప్రధాని మౌనం వహించడం బాధ్యతారాహిత్యమని భా.జ.పా కేంద్రప్రభుత్వానికి తన రాజకీయ ప్రయోజనాలే ముఖ్యమయ్యాయని, దేశం ఎటు పోయినా పట్టించుకునే పరిస్థితి లేదన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ఇవ్వకుండా, కనీసం విభజన హామీలను నెరవేర్చకుండా రాష్ట్రాన్ని కేంద్రం మోసం చేసిందన్నారు. ఆంధ్రాలో ఎలాగూ బిజెపికి స్థానం ఉండదనే కేంద్రం సహాయ నిరాకరణ చేస్తోందన్నారు. నాటి కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రాష్ట్రాలను సమానంగా చూసిందని, విభిన్న మతాలు, విభిన్న సంస్కృతులు, సాంప్రదాయాలను గౌరవిస్తూ లౌకిక వాదాన్ని అమలు చేసిందన్నారు. ఇప్పటికైనా ప్రధాన మణిపూర్‌లో శాంతి నెలకొల్పేందుకు చర్యలు తీసుకోవాలని, అన్ని రాష్ట్రాలను సమానంగా చూసే విజ్ఞతను పెంపొందించుకోవాలని హితవుపలికారు. ఈ సమావేశంలో ఆ పార్టీ నాయకులు గౌస్‌ఖాన్, వంకరకుంట సుధాకర్, పుట్ల గంగాద్రి తదితరులు పాల్గొన్నారు.

# దళిత వర్గాల ఉదయ భాస్కరుడు గద్దర్



బేకరీ గంగాధర్

**పుట్టపర్తిరూరల్, జులై 06, ప్రభాతవార్త**
సమాజంలో అస్పృశ్యత, అసమానతలను రూపుమాపడానికి తన జీవితాన్నే త్యాగం చేసిన విప్లవ యోధుడిగా, సమసమాజ స్థాపనకు తన ఆటపాటలతో సమాజంలోని అణగారిన వర్గాలను మేలుకొల్పిన ఉదయ భాస్కరుడు గద్దర్ అని, ఆయన మృతి జీర్ణించుకోలేనిదని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి జిల్లా అధ్యక్షులు బేకరీ గంగాధర్ సంతాపం వెలిబుచ్చారు. ఆదివారం విప్లవ యోధుడు గద్దర్ మృతి చెందడం పట్ల ఆయన ఆత్మకు శాంతి కలగలాని ఆయన ఆకాంక్షించారు. ఆయన అలుపెరగని పోరాటంతో సమాజంలో దళిత, అణగారిన వర్గాలకు స్వేచ్ఛ కల్పించారని, గద్దర్ స్ఫూర్తితో తమ లాంటి ఉద్యమ కార్యకర్తలు ఎందో తయారు చేసిన యుద్ధ నౌకగా గద్దర్ పేరుగాంచారన్నారు. గద్దర్ ఆశయ సాధనకు తమవంతు పోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎం.తిప్పన్న, ఎస్‌టిడి నరసింహులు, ఫోటో సాయి, నరసింహులు, జి.రామయ్య, వెంకటరాముడు, రంగప్ప, నరసింహమూర్తి, నర్సింహులు తదితరులు తమ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

# యుటిఎఫ్ జిల్లా కార్యదర్శుల ఎంపిక పట్ల హర్షం

**పుట్టపర్తిరూరల్, ఆగస్టు 06, ప్రభాతవార్త**



యుటిఎఫ్ జిల్లా కార్యదర్శిగా ఎంపికైన శివ కందుకూరి

శ్రీసత్యసాయి జిల్లా యుటిఎఫ్ జిల్లా కార్యదర్శులుగా శివ కందుకూరు, కోనంకి చంద్రశేఖర్‌లను ఎంపిక చేయడం పట్ల యుటిఎఫ్‌నాయకులు హర్షం వెలిబుచ్చారు. ముఖ్యంగా పుట్టపర్తి ప్రాంతానికి చెందిన వీరిరువురు జిల్లా కార్యదర్శులుగా ప్రాతినిథ్యం వహించడం ఆనందంగా ఉందన్నారు. హర్షం వ్యక్తం చేసిన వారిలో స్థానిక యుటిఎఫ్ నాయకులు భాస్కరయ్య, సంపత్‌కుమార్, రవీందర్ రెడ్డి, బాబు, లక్ష్మినారాయణ, బాబయ్య, రవికుమార్, బాబావలి, పవన్, తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా నూతన జిల్లా కార్యదర్శిగా ఎంపికైన శివ కందుకూరి మాట్లాడుతూ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి యూటిఎఫ్ రాజీలేని పోరాటాలు చేస్తున్నదని, తన వంతుగా సంఘం అభివృద్ధికి , ఉపాధ్యాయుల డిమాండ్ల పరిష్కారం కొరకు కృషి చేస్తానన్నారు. ఈ మేరకు తన ఎంపికకు సహకరించిన పుట్టపర్తి, కొత్తచెరువు, బుక్కపట్నం మండలాల యుటిఎఫ్ నాయకులు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలియజేశారు.

# జనసేన పార్టీలో చేరిన పలువురు యువకులు

- కండువాలుకప్పి ఆహ్వానించిన మండల అధ్యక్షులు అచ్చనాల కేశవ్



పార్టీలో చేరిన వారితో మండల అధ్యక్షుడు అచ్చనాల కేశవ్ తదితరులు

**ఉరవకొండ, ఆగస్టు 6 ప్రభాతవార్త**
వజ్రకరూరు మండలం చాబాలా గ్రామానికి చెందిన యువకులు నరేంద్ర, రాజా, విజయ్, రాజశేఖర్, శివకుమార్, అంజి, మోహన్, రాజేష్, ఆంజినేయులు, విష్ణు, ఆది తదితరులు జనసేన పార్టీలో చేరారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో పార్టీ వజ్రకరూరు మండల అధ్యక్షులు అచ్చనాల కేశవ్ వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రాష్ట్రాభివృద్ధే ధ్యేయంగా ప్రజల కష్టసుఖాల్లో తోడుంటూ ఆహర్నిషలు శ్రమిస్తున్న జనసేన పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్ ఆశయాలు, లక్ష్యాలు తమను ఆకర్షించాయని యువకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల ఉపాధ్యక్షుడు హరిశంకర్‌నాయక్, కార్యదర్శి సూర్యనాయక్ తదితరులు పాల్గొన్నారు.

# కణేకల్లులో ఘనంగా చిన్న పీర్ల పండుగ





ఘనంగ చిన్న పీర్లపండుగ , పీర్లకు తులాభారంగా బెల్లం సమర్పించిన సాఫ్ట్వేర్ ఇంజనీర్ ఎం.రాజేశ్వరి దేవి

**కణేకల్లు.ఆగస్టు 6,ప్రభాతవార్త:**
మండల కేంద్రంలోని ఉరవకొండ రోడ్డు ప్రాంతంలో చిన్న పీర్ల దేవుళ్ళు కోలువు దీరారు.గత 14 ఏళ్లుగా ఈ ప్రాంతంలో ఘనంగా పండుగను ప్రజలు నిర్వహిస్తున్నారు. ఆదివారం ప్రజలు చదివింపులు చేపట్టి తమ మొక్కులను తీర్చుకున్నారు. నేడు దేవుళ్ళు జలధి వేళ్ళనున్నాయి.

# కరాటే ఆత్మరక్షణతో పాటు ఆరోగ్యానికి శ్రేయస్కరం



కరాటేలో శిక్షణ ఇస్తున్న దృశ్యం

**కొత్తచెరువు, ఆగస్టు 06, ప్రభాతవార్త**
కరాటే శిక్షణ వల్ల ఆత్మరక్షణ విద్యతో పాటు మంచి ఆరోగ్యానికి శ్రేయస్కరమౌతుందని హిందూపురం ఇండియన్ మాస్టర్ అసోసియేషన్‌కు చెందిన కె.ప్రభాకర్ తెలియజేశారు. ఈ మేరకు ఆదివారం కొత్తచెరువులోని ప్రభుత్వ బాలికల పాఠశాల నందు ఆదివారం నుండి కరాటే యోగా నందు శిక్షణ తరగతులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,విద్యార్థులు ఇలాంటి కళలను నేర్చుకునే విధంగా అందరూ ప్రోత్సహించాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. ఈ శిక్షణ కార్యక్రమాలను



కరాటే శిక్షణలో పాల్గొన్న విద్యార్థుల బృంద చిత్రం

ప్రతి ఆదివారం సాయంత్రం 03:00 గంటల నుండి 06:00 గంటల వరకు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ శిక్షణలో భాగంగా విద్యార్థినీ విద్యార్థులకు కరాటేలోని మెలుకువలు, యోగ ఆసనాలను నేర్పించడం జరిగింది. కరాటే నేర్చుకోవడం వల్ల ఆత్మరక్షణకు మరియు ఆరోగ్యానికి ఎంతగానో ఉపయోగపడుతుందని, అసోసియేషన్ మాస్టర్ ఎ.రామచంద్ర, మాస్టర్ బి.మహేంద్రలు తెలియజేశారు.

# సీసీ రోడ్డును తొలగించడంతో విద్యార్థులకు అసౌకర్యం

**అమరాపురం,ఆగస్టు 6,ప్రభాతవార్త:**



పాఠశాల రోడ్డు బురదమయం

మండల పరిధిలో ఉదుగూరు గ్రామం నందు ప్రాథమిక పాఠశాల ముందు ఉన్న సీసీ రోడ్డును తొలగించి కొత్త రోడ్డు వేయడానికి సంబంధిత కాంట్రాక్టర్ ఏర్పాటు చేయడంతో గత వారం రోజుల క్రితం కురిసి వర్షం కారణంగా బుదమయం అయినట్లు ప్రజలు వాపోతున్నారు. బురదరమయంగా రోడ్డు మారడం వల్ల విద్యార్థులు పాఠశాలకు వెళ్లడానికి ఇబ్బందులు పడుతున్నారు. పాఠశాల ప్రక్కలోనే వాటర్ ట్యాంక్ ఉండడంతో నీరు తెచ్చుకోవడానికి మహిళలు,వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.విద్యార్థుల సౌకర్యం కోసం సంబంధిత అధికారులు చోరవ తీసుకోని విద్యార్థులు పాఠశాలకు వెళ్లడానికి ఉపయోగకంగానైనా రోడ్డును ఏర్పాటు చేయడానికి కృషి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# ఉరవకొండ తహశీల్దార్‌గా డీటీ జి.హరిప్రసాద్‌కు ఎఫ్ఏసీ బాధ్యతలు

-ఉత్తర్వులు వెలువరించిన డీఆర్ఓ బి.గాయత్రిదేవి



డిప్యూటీ తహశీల్దార్ జి.హరిప్రసాద్

**ఉరవకొండ, ఆగస్టు 6 ప్రభాతవార్త :**
ఉరవకొండ మండల తహశీల్దార్‌గా డిప్యూటీ తహశీల్దార్ జి.హరిప్రసాద్‌కు పూర్తీ అదనపు బాధ్యతలు కేటాయించారు. ప్రస్తుతం విడపనకల్లు తహశీల్దార్ బి.ఈరమ్మ ఉరవకొండ తహశీల్దార్‌గా అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే డిప్యూటీ తహశీల్దార్ జి.హరిప్రసాద్‌కు ఎఫ్ఏసీ బాధ్యతలు అప్పగిస్తూ జిల్లా కలెక్టర్ బి.గౌతమి ఆదేశాల మేరకు జిల్లా రెవిన్యూ అధికారి బి.గాయత్రిదేవి ఉత్తర్వులు వెలువరించారు.

## రైతు సంఘం నాయకులు అక్రమ అరెస్టు



రైతు సంఘం మండల కార్యదర్శి వెంకట్ ను పోలీసులు అరెస్టుచేసిన దృశ్యం

బుక్కరాయసముద్రం ఆగస్టు 6 ప్రభాతవార్త

రైతు సంఘం నాయకుల అక్రమ అరెస్టులు ఆపాలని బుక్కరాయసముద్రం మండల సిపిఐ రైతు సంఘం కార్య దర్శి కె. వెంకట్ ను ఆది వా రం బుక్కరా యసముద్రం పోలీసులు వెంకట్ ఇంటి వద్దనే అరెస్టు చేశారు.ఈ సం దర్భంగ వారు మాట్లడులతు ఏపి రైతు సంఘం ఆధ్వర్యంలో విజయవాడలో నేడు రైతుల సమస్యల పరిష్కారం కోసం శాంతియుతంగా తలపెట్టిన ధర్నా కార్యక్రమానికి తరలి వెళ్ళుతుంటే రాష్ట్ర ప్రభుత్వం పోలీసులద్వారా ధర్నాకు వెళ్ళకుం ఇండ్లవద్దనే అరెస్టులు చేయడం సోచనీయం.ప్రభుత్వం రైతు ఉద్య మాలను అణిచివేయాలని చూడడం చాలా అన్యాయం దీనిని తీవ్రంగా ఖండి స్తూ అరెస్టులవల్ల ఉద్యమాలను ఆపలేరన్నారు. అక్రమ అరెస్టులు చేయడం ప్రభుత్వనికి మంచి పద్దతి కాదన్నారు.ఇప్పటి కైన అక్ర అరెస్టులను ఆపాలని బుక్కరాయసముద్రం రైతు సంఘం నాయకులు హెచ్చరించడమైనది.

## మృతుని కుటుంబానికి స్నేహితుల ఆర్థిక సహాయం

### - స్నేహితుల దినోత్సవం రోజున రూ.67 వేల అందజేత



స్నేహితుని తల్లికి ఆర్థిక సహాయాన్ని అందజేచేస్తున్న దృశ్యం.

పామిడి, ఆగస్టు 06 ప్రభాతవార్త

స్నేహమేరా జీవితం.. స్నేహమేరా శాశ్వితం అన్న సూక్తి నిదర్శనంగా నిలుస్తున్నారు ఇటీవల మరణించిన ఉపాద్యాయుడు అమరేంద్ర స్నేహితులు. ఈమేరకు మరణించిన స్నేహితుడు అమరేంద్రను మరువలేని స్నేహితులు అందరూ కలిసి స్నేహితుల దినోత్సవం రోజైన ఆదివారం అతడి తల్లిని కలిసి రూ.67 వేలను అందించారు. ఈసందర్భంగా స్నేహితుల బృందంలో ఒకరైన విఆర్ఓ దాదాఖలంధర్ మాట్లాడుతూ వెల కట్టలేనిది స్నేహమని జీవితాంతం తోడుండే స్నేహ బందాన్ని వీడరాదని ఆన్నారు. బ్రతికున్నప్పుడే మనుషలను మరిచిపోతున్న నేటి సమాజంలో మృతి చెందిన స్నేహితుడిని స్మరించు కుంటూ మేమంతా అతని కుటుంబాన్ని ఆదుకోవాలని నిర్ణయించి ఆర్థిక సహాయాన్ని అందించటం జరిగిందన్నారు. ఆందోళన చెందవద్దని మేమంతా అండగా ఉంటూ ఆదుకుంటామని ఆమెకు భరోసా ఇచ్చామని వెల్లడించారు. ఈకార్యక్రమంలో మృతుడు అమరేంద్ర స్నేహితులు దాదాఖలంధర్, ఈశ్వర య్య, వెంకటేష్, సుధర్శన్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి, నారాయణరెడ్డి, సర్వేష్‌రెడ్డి, నాగరాజు, మధుసూదన్‌రెడ్డి, వెంకటేష్, ఖాదర్‌బాషా, సురేష్‌నా యుడు, గురుస్వామి, శంకర్‌ప్రసాద్, రమేష్, బుసచంద్ర, భాస్కర్‌రెడ్డి, బుజ్జీ, నక్కా సుధాకర్, మహమ్మద్‌షఫీ, విజయ్‌సాయిరెడ్డి, రహీమ్, షాషావళి, కొండన్న, జయరాజు, మహేష్, అనీల్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ 'బలమో' అంగ 'బలమో' రైతుకు అన్యాయం

### - 4ఎకరాల విత్తిన వేరుశెనగను దున్నేసిన ప్రత్యర్థి రైతు

తలుపుల, ఆగస్టు 06 ప్రభాతవార్తః

మండలపరిదిలోని పులిగిండ్లపల్లి పంచాయితీలో గల సర్వే నెంబర్ 462 -2లో ఉన్నటువంటి భూమిని రాజునోలపల్లి గ్రామానికి చెందిన వెంకట స్వామి మనవడు విత్తిన వేరుశెనగను విత్తాడు.అగ్రహారంపల్లికి చెందిన చిన్న రామన్న మొలకెత్తిన పంటను రోటావేటర్‌తో దున్నేశాడు.వివరాలకెళితే రాజు నోలపల్లి గ్రామానికి చెందిన వెంకటస్వామి అగ్రహారంపల్లికి చెందిన చిన్నరామ న్నకు గుత్తకు ఇవ్వడం జరిగింది.గత 20సంవత్సరాల నుంచి భూమిని సాగు చేస్తూ పట్టా చేసుకున్నారు.తాత తండ్రి చనిపోవడంతో మనవడు భూమి నాదని పంట పెట్టడంతో పంట పెట్టిన తరువాత 10రోజుల మొల కెత్తిన పంటను నాశనం చేశాడు.పక్కాగా ఈ పాస్ బుక్,ఒన్‌బి,అడంగల్ మా పేరు తో ఉన్నా అక్రమంగా పంటను దున్నేశాడు.అక్రమంగా ఆఫ్ లైన్‌లో పట్టాపా సు బుక్ చేయించుకొన్నాడు.దీనిపై కోర్టులో కేసు పెట్టినాము.సదరు కోర్టులో పొలం మాదేనని తీర్పు వచ్చినది.అయినా సదరు భూమిలో వేరుశెన గ పంట పెట్టినాము.5వ తేదీ మధ్యాహ్నా ం 1గంట సమయంలో అగ్రహా రం పల్లికి చెందిన చిన్న రామ న్న దౌర్జన్యంగా మేము వేసుకొ న్న పేరుశెనగ పం టను ట్రాక్టర్ రోటావేటర్ సహాయంతో మొత్త ం పంటను కనిపించకుండా పూ డ్చి వేశాడు. ప్రభుత్వం ఇచ్చిన మా సొంత పట్టాలో దౌర్జన్య ంగా ఈ విదంగా చేయడం దారుణమని పేర్కొన్నారు. నాకున్న ఈ పొలం చేతికి దక్క కపోతే



మొలకెత్తిన వేరుశెనగ పంటను చూపిస్తున్న రైతు వీరాంజినేయులు

నేను, నాబార్య, పిల్లలతో ఆత్మహత్య చేసుకుకుంటామని తెలిపారు.

## వివిధ కార్యక్రమాల్లో ఆర్థిక సహాయం అందించిన పూల

తనకల్లు, ఆగస్టు 6, ప్రభాతవార్త:

మండల పరిధిలోని దిగువతొట్లిపల్లి పంఛాయతీ మబ్బువారిపల్లికి చెందిన గోళ్ళపల్లి రఘునాథ్‌రెడ్డి కుమారుడు కామేష్‌రెడ్డి పెద్దకర్మ కార్యక్రమం నందు వైసిపి రాష్ట్ర ఈసిఈ సభ్యులు పూల శ్రీనివాసరెడ్డి పాల్గొనడం జరిగింది. అదేవిధంగా మబ్బువారిపల్లికి చెందిన రమణారెడ్డి ప్రమాదవశాత్తు గాయపడి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండటంతో వారిని పరామర్శించి రూ. 10వేలు ఆర్థిక సహాయం అందజేసిన అనంతరం ఇదేగ్రామానికి చెందిన అమర్‌నాథ్‌రెడ్డి ఏర్పాటుచేసిన తేనీటి విందులో పూలశ్రీనివాసరెడ్డి పాల్గొనడం జరిగింది. అనంతరం మబ్బువారిపల్లి ఎస్‌సి కాలనీకి చెందిన వెంకటమ్మ అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న వైసిపి రాష్ట్ర సిఈసి సభ్యులు పూలశ్రీనివాసరెడ్డి వారిని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. పూలశ్రీనివాసరెడ్డితో పాటు ఎస్.జనార్ధన్‌రెడ్డి, లక్ష్మీపతి, మబ్బు అశోక్‌రెడ్డి, జనార్థన్‌రెడ్డి, నీలకంఠరెడ్డి, పి.దస్తగిరి, చేరుకురి రవి, డి. కొండయ్య, జమ్ము రామాంజులు, కె.రఘురామ్, బసిరెడ్డి గణపతిరెడ్డి, దాదప్ప, బి. నరసింహులు, జి. నర్సిరెడ్డి, పూల ప్రకాష్‌రెడ్డి, ఎస్.అమర్ నాథ్‌రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గుమ్మేపల్లిలో ముగిసిన మొహరం వేడుకలు

శింగనమల, ఆగస్టు 6 ప్రభాతవార్త

మండల పరిధిలోని గుమ్మేపల్లి గ్రామంలో ఆదివారం మొహరం వేడుకలు ముగిశాయి. గత 10 రోజులుగా జరుగుతున్న వేడుకలు ఎటువంటి అవాంఛ నీయ సంఘటనలు జరగకుండా పోలీసులు, గ్రామ సర్పంచు డేగల లలిత మ్మ, పంచాయితీ రాజ్ సభ్యులు డేగల కృష్ణమూర్తి గ్రామ పెద్దలు ఆధ్వర్య ంలో పర్యవేక్షణచేసి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.



మొహరం సందర్భంగా ముస్తాబైన పీర్లు

## నల్లచెరువు ప్రభుత్వ ఖాజీగా మౌలానా హయాత్ ఖాన్

నల్లచెరువు, ఆగస్టు 6, ప్రభాతవార్త:

మండల ప్రభుత్వ ఖాజీగా మదరసా ఏ రియాజుల్ ఉలూమ్ నిర్వాహకులు మౌలానా హయాత్ ఖాన్ నియమింపబడ్డారు. ఈ సందర్భంగా హయాత్ ఖాన్ స్థానిక మదరసా నందు ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2018 సంవత్సరంలో తాను మండల ఖాజీ పోస్టుకు దరఖాస్తు చేసుకున్నాననీ అందుకు అన్ని అర్హతలు తనకు ఉన్నాయనీ, పోస్టుకు సరిపడా విధ్యార్హతతో పాటు ముస్లిం సమాజానికి ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టానని మద్యలో కొన్ని అవాంతరాలు ఎదురైనా చివరికి తాను చేస్తున్న సేవలను గుర్తించి ప్రభుత్వం ఈ అవకాశం కల్పి ంచిందని పేర్కొన్నారు. రాష్ట్ర మైనార్టీ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ నుంచి తనకు నియామక పత్రాలు అందాయని ఈ సందర్భంగా విలేకరులకు చూపించారు. మండలంలో జరుగు ముస్లిం వివాహాలు, ఇతరా కార్యక్రమాల కోసం తమకు సంప్రదించాలని, నిరుపేదలకు వివాహాలకు మరియు ఖననాలకు తాము ఉచితంగా సేవ చేస్తామని పేర్కొన్నారు. తనకు ఈ అవకాశం కల్పించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు.



మౌలానా హయాత్ ఖాన్‌ను సన్మానించి శుభాకాంక్షలు తెలుపుతున్న మండల మైనార్టీ సోదరులు

## ఈ నెల 8న సర్వసభ్య సమావేశం

నంబులపూలకుంట, ఆగస్టు 6, ప్రభాతవార్త:

స్థానిక మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం నందు ఈ నెల 8న మంగళవారం సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపిపి ఈటె రాము, ఎంపిడిఓ ఆదినారాయణలు పేర్కొన్నారు. మండల వ్యాప్తంగా ప్రజ లు ఎదుర్కొంటున్న పలు సమస్యల గురించి ఈ సమావేశంలో చర్చించ నున్నట్లు తెలిపారు. రానున్న రోజుల్లో ప్రజలకు మంచినీటి ఇబ్బందులు రాకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు. ప్రతి గ్రామానికి మంచి నీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. సమావేశానికి మండలంలోని ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, మండల స్థాయి అన్ని శాఖలకు చెందిన అధికా రులు, సమగ్ర సమాచారంతో సమావేశానికి తప్పకుండా హాజరుకావాలని ఎంపిపి తెలియజేశారు.

## వైసిపి పార్టీకి కార్యకర్తల అండదండలే ముఖ్యం

### -విందు కార్యక్రమంలో పాల్గొన్న పూల శ్రీనివాసరెడ్డి

నంబులపూలకుంట, ఆగస్టు 6, ప్రభాతవార్త:

మండల పరిధిలోని జౌకల గ్రామం నందు రాంప్రసాద్‌రెడ్డి ఏర్పాటుచేసిన విందు కార్యక్రమానికి వైసిపి రాష్ట్ర సిఈసి సభ్యులు పూలశ్రీనివాసరెడ్డి పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి పార్టీ కార్యకర్తల సంక్షేమానికి అన్ని విధాలుగా అండగా ఉంటూ వారికి సంక్షేమానికి కృషి చేస్తానన్నారు. కార్యకర్తలకు తాను ఎప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సంక్షేమానికి కృషి చేస్తానని,పార్టీకి కార్యకర్తల అండదండలే ముఖ్యమని ఈ సందర్భంగా పేర్కొన్నారు. కార్యక్రమానికి పూల శ్రీనివాసరెడ్డితో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు, వైసిపి నాయకులు రాంప్రసాద్‌రెడ్డి, పుల్లారెడ్డి, రాజగోపాల్‌రెడ్డి, అంజన్‌రెడ్డి, కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

విందు కార్యక్రమానికి హాజరైన పూలశ్రీనివాసరెడ్డి →



## పెన్నహోబిళంలో కనువిందు చేస్తున్న జలపాతాలు..!!







## పాఠశాల ద్వారపాలకుల్లా కంపచెట్లు దర్శనం

నంబులపూలకుంట, ఆగస్టు 6, ప్రభాతవార్త:

విద్యార్థులు సరైన విద్యనందించి ఉన్నత శిఖరాలకు వెళ్ళాలంటే పాఠశాల ఉపాధ్యాయులుతో పాటు పాఠశాల వాతావరణం కూడా ప్రముఖపాత్ర పోషిస్తుం ది. అహ్లాదకరమైన వాతావరణం ఉండటం వల్ల ఉపాధ్యాయులు చెప్పి పాఠాలు, క్రమశిక్షణ నేర్చుకోవడానికి విద్యార్థులకు సులభంగా ఉంటుంది, దేవాలయంగా ఉండాల్సి న పాఠశాలలో పిచ్చిమొక్కలు, ముళ్ళ కంపలు, వయ్యారిభామ మొక్కలు ఏపుగా పెరిగినా పట్టించుకోని సంఘటన ఎన్‌పికుంట మండల పరిధిలోని రెడ్డివారిపల్లికి మిట్ట వద్ద ఉన్న ప్రాథమిక పాఠశాలలో చోట్టు చేసుకుంది. పాఠశాల చుట్టూ కంపచెట్టు, ముళ్ళ కంపలు, వయ్యారిభామ మొక్కలు ఏపుగా పెరిగి ఉండటం వల్ల విషసర్పా లు, క్రిమికీటకాలు అధికంగా ప్రభలి విద్యార్థులకు ఆపదకు గురిచేసేలా ఉన్నాయి. ఈ ప్రాంతంలో వంకలు అధికంగా ఉండి నీరునిలువ ఉండటం వల్ల పాములు, పచ్చిమొక్కలు ఎక్కువగా ఉంటాయి. దీనివల్ల విద్యార్థులు విద్యాభ్యాసం, క్రమిశిక్షణ, చదువుపై శ్రద్ద ఉండకపోవడంతో పాటు విద్యార్థుల ప్రాణాలకు కూడా ప్రమాదం పొంచిఉందని విద్యార్థుల తల్లిదం డ్రులు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి



పాఠశాల ఆవరణంలో అధికంగా పెరిగిన కంప, వయ్యారిబామ మొక్కలు

వీలైనంత త్వరగా పాఠశాలను శుభ్రం చేసి విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేయాలన్నారు.

## అధైర్యపడకండి అండగా ఉంటా

### - బాధిత కుటుంబాలకు వడ్డెర్ల సంఘం అధ్యక్షుడు మల్లెల జయరాం భరోసా



పరామర్శిస్తున్న మల్లెల జయరాం

ఓబుళదేవరచెరువు, ఆగస్టు 6, ప్రభాతవార్త : అధైర్యపడకండి అండగా ఉంటానని పలు సమస్యల కారణంగా బాధపడుతున్న బాధిత కుటుంబాలకు ఉమ్మడి అనంతపురం జిల్లా వడ్డెర్ల సంఘం అధ్యక్షుడు మల్లెల జయరాం భరోసా ఇచ్చారు. ఆదివారం ఓడీచెరువు, అమడగూరు మండలాల్లో విస్తృతంగా జయరాం పర్యటించారు. ఓడీచెరువు మండలంలోని యం కొత్తపల్లి, ఇనగళూరు, గొల్లపల్లి, రామిరెడ్డిపల్లి, చెట్టువారిపల్లి, బోడెద్దులవారిపల్లి, నల్లగుట్లపల్లి, బోగానిపల్లి, నారప్పగారిపల్లిలో పర్యటించారు. గొల్లపల్లి గ్రామానికి చెందిన వెంకటలక్ష్మమ్మ అనారోగ్య కారణంగా మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి అండగా ఉంటానన్నారు. అదే విధంగా ద్విచక్ర ప్రమాదంలో గాయపడ్డ బోగానిపల్లికి చెందిన మంకముతక గంగరాజును పరామర్శించి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. కొంత మేర ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా మల్లెల జయరాం మాట్లాడుతూ వడ్డెర కులబాంధవులు ఎటువంటి కష్టం వచ్చినా తన దృష్టికి తీసుకురావాలన్నారు. ఆపన్న హస్తం అందించేందుకు తాను ఎల్లవేళలా సిద్ధంగా ఉంటానన్నారు. జయరాం వెంట వడ్డెర సంఘం నాయకులు కేఓ వెంకటరమణ, రామిరెడ్డిపల్లి రమణ, బళ్లారి వెంకటరమణ, చెట్టువారిపల్లి రమ ణప్ప, యం కొత్తపల్లి రమణప్ప, కిష్టప్ప, అంజి తదితరులు ఉన్నారు.

**బహిరంగ ప్రకటన**

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడం ఏమనగా M.NARESH, S/o M.RAMASUBHAUIAH, H.No.1/22, YADIKI, ATP నందు నివసిస్తున్నారు. తాడిపత్రి శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ తాడిపత్రి బ్రాంచ్ వారు వీరి ప్రాపర్టీని తనఖా పెట్టుకొని రుణం ఇస్తున్నారు. సదరు షెడ్యూలు స్థిరాస్తిపై ఎవరికైనా ఎటువంటి క్లైమ్‌లు, ఆక్షేపణలు ఉన్న ఎడల నేటి నుండి ఏడు రోజుల లోపు క్రింది చిరునామాకు సంప్రదించగలరు.

**SCHEDULE OF IMMOVABLE PROPERTY**

This Property holder Name : **M.GAYATHRI**

**SY NO: 1254 Total: 06.06 SFETS Plot No-93,94**

The property is situates in **YADIKI** with the following particulars.

**DOC NO: 1902/2020**

East: LAND OF RAMAMURTHI NAIDU, South: PLOT NO. 92 , West : 23 FEET ROAD, North: PLOT NO. 95

**C.RAMESHNATHA REDDY (Advocate), TADIPATRI**

# చేతి వృత్తిదారుల అభివృద్ధికి ప్రత్యేక కార్పోరేషన్ ఏర్పాటు చేయాలి

## - జాతీయ బిసి ఫెడరేషన్ చైర్మన్ జస్టిస్ ఈశ్వరయ్య

అనంతపురం కల్చరల్, ఆగస్టు 6 ప్రభాతవార్త

దేశంలో చేతి వృత్తుల, వృత్తిదారుల అభివృద్ధికి ప్రభుత్వాలు ప్రత్యేక కార్పొరేషన్‌లు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని జాతీయ బిసి ఫెడరేషన్ చైర్మన్ జస్టిస్ ఈశ్వరయ్య పేర్కొన్నారు. ఆదివారం తిరుపతి శ్రీ పద్మావతి అతిథి గృహంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జస్టిస్ ఈశ్వరయ్య మాట్లాడుతూ.. ఈ దేశంలో చేతి, వృత్తిదారులు ఒక్క రోజు వారి వృత్తిని పక్కన పెట్టి నిరసన తెలియజేపడితే దేశం స్థంబి స్తుందనే విషయం ప్రభుత్వాలు తెలుసుకోవాలని తెలిపారు. అనంతరం ఏపి చేతి వృత్తిదారుల సమాఖ్య అధ్యక్షులు తాటి కొండ రంగబాబు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విబి భాస్కర్‌బాబు ఆధ్వర్యంలో రాష్ట్రంలోని వివిధ వృత్తుల సంఘ నాయకుల సమస్యలను జస్టిస్ ఈశ్వరయ్యకు తెలియజేసి, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. ఈ సందర్భంగా ఆర్టిజాన్స్ వెల్ఫేర్ అసోషియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిలు రంగబాబు, విబి భాస్కర్ బాబులు మాట్లాడుతూ .. రాష్ట్రంలో కొన్ని రకాల వృత్తులు చేసుకునే వారికి ప్రభుత్వం తరపున గుర్తింపు కార్డులు కూడా లేకపోవడం చాలా దురదృష్టకరమన్నారు.



మాట్లాడుతున్న జాతీయ బిసి ఫెడరేషన్ చైర్మన్ జస్టిస్ ఈశ్వరయ్య

# పుంగనూరులో పోలీసులుపై దాడులను ఖండిస్తున్నాం

## - వైఎస్ఆర్ టిఎఫ్ రాష్ట్ర అధికార ప్రతినిధి కె.ఓబుళపతి

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 6 ప్రభాతవార్త

పుంగనూరులో చంద్రబాబు పర్యటన సందర్భంగా జరిగిన ఘర్షణల్లో శాంతిభద్రతల విధి నిర్వహణలో ఉన్న పోలీసులపై రాళ్ల దాడి చేయడం తీవ్రమైన ఆక్షేపణీయమని ఆందోళనకరమైన విషయం అని ఈ దాడులను పూర్తిగా ఖండిస్తున్నామం అని ఆంధ్రప్రదేశ్ వైఎస్ఆర్ టీచర్స్ ఫెడరేషన్ వ్యవస్థాపకుడు రాష్ట్ర అధికార ప్రతినిధి కె.ఓబుళపతి ఒక ప్రకటనలో తెలిపారు. ఓబుళపతి మాట్లాడుతూ.. అనునిత్యం ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు రక్షణ గా పని చేస్తున్న పోలీసులను, ప్రభుత్వానికి, ప్రజలకు వారదిగా బాధ్యతతో పని చేసే ప్రభుత్వ ఉద్యోగులను దుర్భాషలాడటం అవమాన పరచడం వారిపై దాడి చేయడం అనేటువంటిది ప్రజా స్వామ్య పరిపాలనలో ఏ రాజ కీయ పార్టీ చేసినా ఆమోదయోగ్యమైంది కాదని తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా శాసన వ్యవస్థ న్యాయ వ్యవస్థా ఇంకా మెరుగైన టువంటిచట్టాలను ప్రతి విషయంలోనూ ప్రజలకు ప్రజా ప్రతినిధులకు సమాజంలో ప్రతి ఒక్కరి శాంతి భద్ర తలు అందిస్తున్న పోలీసు వ్యవస్థకు, అన్ని ప్రభుత్వ ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు వారి కుటుంబాలకు మరింత రక్షణ కల్పించేలా చట్టపరమైన చర్యలు చేపట్ట వలసిందిగా ఆంధ్రప్రదేశ్ వైఎస్ఆర్ టిఎఫ్ రాష్ట్ర అధికార ప్రతినిధి కె.ఓబుళపతి ప్రభుత్వాన్ని కోరారు.



మాట్లాడుతున్న కె.ఓబుళపతి

# 10న ఉచిత కంటి మెగా వైద్యశిబిరం - డాక్టర్ నల్లపటి తిరుపతినాయుడు వెల్లడి

పామిడి, ఆగస్టు 06 ప్రభాతవార్త

స్థానిక శ్రీ భావసార క్షత్రీయ కళ్యాణ మండపం నందు ఈనెల 10న గురువారం లయన్స్‌క్లబ్ ఆద్వర్యంలో ఉచిత కంటి మెగా వైద్యశిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ప్రభుత్వ ఆయూష్ సీనియర్ వైద్యాధికారి, లయన్స్‌క్లబ్ వ్యవస్థాపక అద్యక్షులు డాక్టర్ నల్లపాటి తిరుపతినాయుడు ఆదివారం 'ప్రభాతవార్త'కు తెలిపారు.

కంటిచూపు మందగించిన వారికి బెంగుళూరు శంకరకంటి ఆసు పత్రి కంటి వైద్యనిపుణులు పరీక్షలు నిర్వహించి వైద్యసేవల అనంతరం మం దులను ఉచితంగా పంపిణీ చేస్తారని అవసరమైన పక్షంలో ఆపరేషన్లకు రెఫర్ చేసి ఆసుపత్రి నిర్వాహకులే ప్రత్యేక బస్సుల్లో బెంగుళూరుకు తీసుకెళ్ళి ఆపరే షన్ల అనంతరం తిరిగి వారి గమ్యస్థానాలకు చేర్చటం జరుగుతుం దన్నారు. వైద్యశిబిరానికి హాజరయ్యే వారంతా ఆధార్ కార్డు ప్రతులు, రెండు పాస్‌పోర్టు సైజ్ ఫోటోలు తీసుకుని రావాలని తెలియజేస్తూ పామిడి, ఇతర ప్రాం తాల ప్రజలంతా ఉచిత కంటి మెగా వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ నల్లపాటి తిరుపతినాయుడు కోరారు.



డాక్టర్ నల్లపాటి తిరుపతినాయుడు

# ఎపి పెట్ అండ్ ఎస్ఎం పిడి అసోషియేషన్ సర్వసభ్య సమావేశం

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 6 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా ఎపి పెట్ అండ్ ఎస్ఎ పిడి అసోషియేషన్ సర్వసభ్య సమావేశం అనంతపురంలోని న్యూటౌన్ జూనియర్ కళాశాలలో నాగరాజు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. సమావేశానికి ఎన్నికల పరిశీలకులుగా కర్నూలు జిల్లా నుంచి వెంకటేషులు సెక్రెటరీ జోసెఫ్ లక్ష్మయ్య ప్రెసిడెంట్‌నంద్యాల జిల్లా నుంచి వి.రవికుమార్ నెల్లూరు తిరుపతయ్య అధ్యక్షులు రావడం జరిగింది. వీరి సమక్షంలో జిల్లా అధ్యక్షులుగా ఆర్.సి. అక్కులప్ప ఎస్ఎ పిడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కూడేరు పి.సత్యనారాయణ సెక్రెటరీ ఎస్ఎ పిడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొనకొండ్ల కోశాధికారి సి.శివకేశవులు ఎస్ఎ పిడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మొలకలేడు మహిళ కార్యదర్శిగా నాగమణి ఎస్ఎ పిడి చియ్యేడు, రాయదుర్గం సరిత ఎస్ ఎ పిడి రాయదుర్గం వారిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమ ంలో గత అధ్యక్ష కార్యదర్శిలు కుమార్, రాజా మొర్జీ జిల్లాలోని వ్యాయామ ఉపా ధ్యాయులందరూ పాల్గొనడం జరిగింది.



నూతన సభ్యులను సన్మానిస్తున్న దృశ్యం

# అనంతపురం జిల్లా స్విమ్మింగ్ అసోషియేషన్ న్యూతన కార్యవర్గం

అనంతపురం, ఆగస్టు 6 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం జిల్లా స్విమ్మింగ్ అసోషియేషన్ నూతన కార్యవర్గం ప్రసన్నాయనపల్లి రైల్వే స్టేషన్ ఎదురుగా ఉన్న గిరీష్ స్విమ్మింగ్ అకాడమీలో అనంతపురం జిల్లా స్విమ్మింగ్ అసోషియేషన్ నూతన కార్యవర్గం ఎన్నికైంది. ఈ నూతన కార్యవర్గం 2023-2027 వరకు కొనసాగనుంది. ఈ ఎన్నికలకు ఆంధ్రప్రదేశ్ అమెట్యూర్ ఆక్వాటిక్ అసోషియేషన్ పరశీలకునిగా వైస్‌ప్రెసిడెంట్ యస్.రాజశేఖర్, జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ పరిశీలకునిగా డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ పి.నరసింహారెడ్డి పాల్గొన్నారు. ఎన్నికల అధికరిగా అడ్వకేట్ బి.సత్యనారాయణరెడ్డి వ్యవహరించారు. నూతన కార్యవర్గం అధ్యక్షులు కె.రవి శేఖర్‌రెడ్డి, సెక్రెటరీగా యస్.రాజశేఖర్, కోశా ధికారిగా కె.వి.ప్రసాద్, వైస్ ప్రెసిడెంట్‌గా జిఎస్.విక్రమ్, వి.వెంకటరెడ్డి, సి.రవీంద్రనాథ్, లోకేశ్వర్‌రెడ్డి, జాయింట్ సెక్రెటరీలుగా టి.మ ధుమతి, యస్. శైలజా, కె.భగవతి, ఎం.రంగనాథరెడ్డి, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్‌గా ఆర్. సాయి సింధు, ఎం.శివప్రసాద్, జి.జయకృష్ణ, సురేష్ పెనకాలపాటి, బి.శ్రీకాంత్, వై.శ్రీనివాస్, బి.రాజేష్, సురేష్ కృష్ణ, లీగల్ అడ్వైజర్‌గా బి.సత్య నారాయణరెడ్డిలను ఎన్నుకున్నారు.



స్విమ్మింగ్ అసోషియేషన్ జిల్లా నూతన కార్యవర్గం సభ్యులు

# 12వ తేదిన కలెక్టరేట్ల వద్ద జరుగనున్న ఫ్యాప్టో ధర్నాను విజయవంతం చేయండి

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 6 ప్రభాతవార్త

విద్యా రంగ ఉపాధ్యాయ అపరిష్కృత సమస్యల సాధన కోసం రాష్ట్ర ఫ్యాప్టో పిలుపు మేరకు రాష్ట్రంలోని అన్ని జిల్లాల క లెక్టర్ల కార్యాలయాలలో ఈ నెల 12వ తేదిన జరుగనున్న ధర్నాను విజయవంతం చేయాలని జిల్లా ఫ్యాక్టో పక్షాన ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు పిలుపు నివ్వడం జరిగింది. ధర్నా విజయ వంతం కోసం సన్నాక సమావేశాన్ని ఆదివారం అనంత పురంలోని ఉపాధ్యాయ భవనంలో నిర్వహించడం జరిగింది. పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ద రించాలి, జీవో నెంబర్ 117ను వెంటనే రద్దు చేయాలి, బదిలీలు పదోన్నతులు పొందిన ఉపాధ్యాయులకు వెంటనే జీతాలు చెల్లిం చాలి, ఉపాధ్యాయులను ఒత్తిడికి గురి చేస్తున్న ఉన్నతాధి కారుల వైఖరి మారాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్యాప్టో జిల్లా చైర్మన్ సిరాజుద్దీన్, సెక్రెటరీ జనరల్ లింగమూర్తి, కో చైర్మన్లు గోవిందరాజులు, శ్రీనివాస్‌రెడ్డి, ట్రెజరర్ రెడ్డి కార్య వర్గ సభ్యులు సూర్యుడు, వెంకటేష్, సూర్యనారాయణగౌడ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ప్యాప్టో నాయకులు

# శుభకార్యానికి హాజరైన ఎమ్మెల్యే తిప్పేస్వామి



శుభకార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే తిప్పేస్వామి, వైసీపీ నాయకులు

మడకశిర టౌన్, ఆగస్టు 6 ప్రభాతవార్త

మడకశిర మండల పరిధిలోని చందకచర్ల గ్రామంలోని ఆంజి నేయస్వామి దేవస్థానంలో వైసీపీ నాయకులు తిమ్మారెడ్డి భార్య నవి త శ్రీమంతానికి స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి దంపతులు హాజరై దీవించారు. ఈ కార్యక్ర మానికి మాజీ ఎమ్మెల్యే వైటి. ప్ర భాకర్‌రెడ్డి, కుంచటిగ వక్క లిగ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ నలిని రంగేగౌడ్, స్టేట్ కార్పొరేషన్ డైరెక్టర్ నాగ రాజుగౌడ్, గగన, ఎంపిపి కవితా సత్యనా రాయణ, మండల కన్వీనర్ సింగి ల్ విండో అధ్యక్షులు రామిరెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ లక్ష్మీనరసింహ జయ రాజ్, గుడిబండ జడ్పిటిసి భూతరాజు, సర్పంచులు ప్రభావతి దేవల నాయ క్, హనుమంత గౌడ్, బుల్లసముద్రం సర్పంచు సత్యనారాయణ, వైస్ ఎంపి పి ఎస్ఎన్ మూర్తి, వైకాపా, తేదేపా నాయకులు ఏపిఓలు, ఫీల్డ్ అసిస్టెంట్లు, పంచాయితీ సెక్రెటరీలు, సచివాలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రశ్నించే పాట మూగబోయింది

అనంతపురం, ఆగస్టు 6 ప్రభాతవార్త బ్యూరో

చాలా దురదృష్ట కరం ప్రజా యుద్ధ నౌకగా పేరు గాంచిన గద్దర్ అనే ఓ గుమ్మడి విఠల్ రావు నేడు మరణించడం అంటే ప్రజా పాట మూగబోయింది. ప్రజా యుద్ధంలో తీరని లోటుగా అనంతపురం సాహితీ వేత్తలు, కవులు, గాయకులు, కళాకారులూ ప్రజా సంఘాలు తీవ్ర సంతాపాన్ని తెలియజేస్తున్నారని మహాబోధి సాహిత్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు డి.కృష్ణమూర్తి తెలియజేశారు.

# గద్దర్ మరణం బాధాకరం

అనంతపురం అర్బన్, ఆగస్టు 6 ప్రభాతవార్త

ప్రజాగాయకుడు గద్దర్ ఆకస్మిక మరణం అత్యంత బాధాకరమని టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. నాలుగు దశాబ్దాలపాటు తన పాటలతో ప్రజలను చైతన్య పరిచిన ఆయన కోట్లాది మంది అభిమా నులను సొంతం చేసుకున్నారని ఆదివారం సా యంత్రం ఒక ప్రకటనలో తెలిపారు. తుప్రానంలో పుట్టి తన ఆట పాటలతో విప్ల వోద్యమంలో తూటాగా పేలిన అరుదైన గాయకుడన్నారు. బుర్రకథ ప్రక్రియలో అనేక ప్రయోగాలతో ప్రజాక్షేత్రంలో గజ్జెకట్టి యువకులను ఉగ్రూతలూగించిన ఆయన ప్రజా యుద్ధనౌకగా పేరుగాంచారన్నారు. మూడున్నర దశాబ్దాల నాడు తాను గద్దర్ ఆట, పాటలతో ఎంతో ప్రేరణ పొదానని కాలువ గుర్తు చేశారు. పాటలు రాస్తూ, బాణీలను కడుతూ వాటికి స్వస్వరాన్ని సమకూర్చి లెక్కలేనంతమంది అభిమా నులను పొందిన గద్దర్ నిజంగా ధన్యజీవి అన్నారు. భౌతికంగా మనందరినీ వది లి వెళ్లినా గద్దర్‌పాట, ఆట ఎల్లప్పుడూ సజీవంగా నిలిచి ఉంటాయన్నారు.



మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు

# పంగా వెంకటన్నకు నివాళులు అర్పించిన ఆలూరు సాంబశివారెడ్డి

శింగనమల, ఆగస్టు 6 ప్రభాతవార్త

మండల పరిధిలోని సోదనపల్లి గ్రామానికి చెందిన ఏకుల పంగా వెంకటన్న (90) ఆదివారం ఆకస్మికంగా మృతి చెందాడు. విషయం తెలుసుకున్న రాష్ట్ర ప్రభుత్వ విద్యా సలహాదారులు ఆలూరు సాంబశివారెడ్డి, సింగిల్ విండో అధ్యక్షులు బొ మ్మనశ్రీరామిరెడ్డి, సోదనపల్లి సర్పంచు బొమ్మన గోపాల్‌రెడ్డి, చెవిరెడ్డి, ఏకుల పంగా వెంకటన్న మృతదేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి భరోసా కల్పించారు.



నివాళులు అర్పిస్తున్న ఆలూరు సాంబ శివారెడ్డి

# 60 వక్కచెట్లు ధ్వంసం.. స్టార్టర్‌ను ఎత్తుకెళ్లిన దుండగులు

అగళి, ఆగస్టు 6 ప్రభాతవార్త

మండల పరిధిలోని ఉల్లెకెర గ్రామానికి చెందిన శివమ్మ అనే రైతుకు సంబంధించి 60 వక్కచెట్లను దుండగులు ధ్వంసం చేసి, స్టార్టర్‌ను కూడా ఎత్తుకెళ్లినట్లు బాధితురాలు శివమ్మ కన్నీటి పర్యంతమయ్యారు. గత మూడు నెలల క్రితం 51 చెట్లను ధ్వంసం చేశారని, అదే విధంగా నాలుగు రోజుల క్రితం గుర్తు తెలియని వ్యక్తులు 200 వక్క చెట్లను విరిచి వేయడంతోపాటు డ్రిప్ పరికరాలను కూడా కాల్చి వేశారని, దీనితో వారి దాహం తీరక మరో 51 వక్క చెట్లను నరికి వేయడంతోపాటు స్టార్టర్‌ను కూడా ఎత్తుకెళ్లినట్లు బాధితురాలు తెలిపారు. మరో 150 నుంచి 200 వక్క చెట్లు మిగిలాయని, వాటికి నీళ్లు పెడదామంటే దుండగులు చివరికి స్టార్టర్ మోటారును కూడా ఎత్తుకెళ్లడంతో మిగిలిన వక్క చెట్లకునీళ్లు పెట్టలేని దుస్థితి ఏర్పడిందని, ఉన్నవాటికినీళ్లు పెట్టకుంటే అవి కూడా ఎండిపోతాయని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. వక్క చెట్లు ధ్వంసం చేసిన వారిని పరిశీలించి దుండగులను పట్టుకుని న్యాయం చేయాలని అటు పోలీసులను, ఇటు రెవెన్యూ వారికి విజ్ఞప్తి చేశారు.

# అసైన్డ్ భూములపై ప్రభుత్వ ఆర్డినెన్సు ఉపసంహరించుకోవాలి

## - సిపిఎం జిల్లా కార్యదర్శి వి.రాంభూపాల్

అనంతపురం ,క్లాక్‌టవర్ ఆగస్టు 6,ప్రభాతవార్త: భూమి లేని గ్రామీన పేదలు,దళితుల అభ్యున్నతి, ఆత్మగౌరవం,జీవనోపాధి కోసం ఇచ్చిన అసైన్డ్ భూముల ను ప్రభుత్వమే అమ్ముకోవచ్చుని ఆర్డినెన్స్ తీసుకురా వడాన్ని సిపిఎం జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నది.అసైన్డ్ చట్ట సవరణపై అన్ని రాజకీయా,వ్యవసాయ కార్మిక,దళిత సంఘాలతో చర్చించిన తర్వాతనే ముందుకు వేళ్లాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వి.రాం భూపాల్ డిమాండ్ చేశారు.ఆదివారం గణేనాయక్ భవన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో లక్షల ఎకరాల అసైన్డ్ భూము లు ఉన్నట్లు ప్రభుత్వ నివేధికలు చెబుతున్నాయి. ఇప్పటికే ఈ భూములు పెద్ద సంఖ్యలో అన్యాక్రాంతంమైనాయి.అక్రమంగా భూములు పోందిన వారికి శాశ్వతంగా కట్టబెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం అత్యవసరంగా ఆర్డినెన్స్ తెచ్చిందని విమర్శించారు.ప్రస్తుతం సాగులో ఉన్న వారిలో రెండున్నర ఎకరా ల మాగాణి,5 ఎకరాల మెట్ట ఉన్న రైతులు అసైన్డ్ భూములు కలిగి ఉంటే వారిని మినహాయించాలని డిమాండ్ చేశారు.మన రాష్ట్రంలో వామ పక్షాల పార్టీలు,ప్రజా సంఘాల ఆందోళనల ఫలితంగా సుమారు 32 లక్షల ఎకరాల భూమి పేదలకు పంపిణీ చేయడం జరిగింది.ఇందులో సుమారు 15 లక్షల ఎకరాలకు పైగా అన్యాక్రాంతమైనట్లు కోనేరు రంగారావు భూ కమిటీ చెప్పిం ది.ప్రభుత్వాలు పంపిణీ చేసిన భూమిని అనేక చోట్ల భూస్వాములు, పలుకుబడి కలిగిన వారు పారిశ్రామిక కేంద్రాలు,ఆక్వా చేరువులు, విద్యాలయాలు, నేషనల్ హైవేలు,సోలార్‌ప్లాంట్స్,గాలిమరల కేంద్రాల పేరుతో దళితులకు చెందిన అసైన్డ్ భూములను దౌర్జన్యంగా లాక్కున్నారు. హీరేహాళ్, గుంతకల్లు, కంబదూరు మండలాల్లో గుజరాత్‌కు చెందిన గౌతం ఆదాని కోసం సుమారు 25వేల ఉకరాల భూమిని ఎపిఐఐసి ద్వారా సేకరిస్తున్నారు. ఇందులో అత్యధిక భూములు దళితులు, భూమిలేని నిరుపేదలు సా గుచే సకుంటున్న అసైన్డ్‌భూ ములు వున్నాయి.ఇప్పటికే తాడి పత్రి మండలం తలిరి చేరువు గ్రామం లో సోలార్ ప్లాంట్,చిల మత్తూ రు మండలం లేపాక్షి నాలెడ్జ్ హబ్ కోసం సేకరించిన భూమిలో అత్యధికం అసైన్డ్ హూములు వున్నా యి. కూడేరు మండలంలో పేదలు సాగుచేసు కోంటున్న భూములను గాలి మరల ఏర్పాటుకు, అహుడా ద్వారా ప్లాట్ల వ్యాపారానిరి ప్రభుత్వమే బలవంతాన లాగేసుకుం టుంది. నేడు వైసీపీ ప్రభుత్వం ఈ భూములను కార్పొరేట్ కంపెనీలకు ,రియల్టర్లకు, భూస్వాములకు కట్టబెట్టడానికే చట్ట సవరణ చేసి గవర్నర్ ద్వారా జూలై 31న ఆర్డినెన్స్ తెచ్చారు.సవరించిన సెక్షన్ 3లో ఆపైన్డ్ భూమి మాస్టర్ ప్లాన్ ప్రక్కన వ్యవసాయేతర అవసరాల కోసం(పరి శ్రమలు, విద్యాలయాలు, ఆక్వా,ఇతర ములు)ఆక్రమిం చుకున్న ట్లయితే ఆ భూములకు మార్కెట్ రేట్ ప్రకారంగా అసైన్డ్‌దారులకు డబ్బు చెల్లించాలని సవరణ చేశారు.ఈ సవరణ ద్వారా ఇప్పటికే అన్యాక్రాంతమైన భూములను ఇలంటి తప్పుడు పద్ధతుల పేరుతో పేదల భూములను రాజమార్గంలో కొట్టేయడానికి భూములకు ప్రభుత్వం అవకాశం కల్పించింది.దురాక్రమణ చేసిన భూములను,పరిశ్రమల కోసం సేకరించిన భూముల్లో పరిశ్రమలు స్థాపించని ఖాళీ భూములను వాస్తవ అసైన్డ్‌దారుల పరం చేయాలన్నారు. పేదలు పోందిన అసైన్డ్ భూములను అభివృద్ధి చేసుకోని వారి జీవితాలను, వారి పిల్లల భవిష్యత్ అభివృద్ధి చేసుకోవడానికి పెట్టుబడి, సాగునీటి సౌకర్యం, పరపతి సౌకర్యం కల్పించి అభివృద్ధి చేయాల్సింది పోయి భూములు అమ్ముకోమని ప్రొత్సహించడం అభివృద్ధి నికోదక చర్య.ప్రభుత్వం తెచ్చిన సవరణ అసైన్డ్ భూముల హక్కుదారుల కంటే అక్రమంగా, దౌర్జన్యంగా అనుభవిస్తున్న భూములకు మేలు చేస్తుందని విమర్శించారు. అసైన్డ్ భూములను రక్షించుకోవడానికి సిపిఎం ఆధ్వర్యంలో అగస్టు,సెప్టెంబర్ నెలల్లో జిల్లా వ్యాప్త ఉద్యమాన్ని చేస్తామని తెలిపారు.



వి.రాంభూపాల్

# నిత్య విద్యార్థి న్యాయవాది వృత్తి

## - జిల్లా ప్రిన్సిపాల్, సెషన్స్ జడ్జి జి.శ్రీనివాస్ - అనంతలో జరిగిన ఎఐఎస్‌యు ద్వితీయ జిల్లా మహా సభ

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 6 ప్రభాతవార్త

న్యావాది వృత్తిలోనున్న వారు నిత్య విద్యార్థిగా ఉండాలని జిల్లా ప్రిన్సి పాల్ సెషన్స్ జడ్జి శ్రీనివాస్ పేర్కొన్నారు. అనంతపురం నగరంలోని విజయగనర లా కళాశాలలో ఎఐఎల్‌యు (ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్) జిల్లా ద్వితీయ మహా సభ ఆదివారం జరిగింది. ఆ సంఘం జిల్లా గౌవరవాధ్యక్షులు సీతారామరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లా జడ్పి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆల్ ఇండియా బార్‌కౌన్సిల్ సభ్యులు రామిరెడ్డి, సీనియర్ న్యాయవాది గురుప్రసాద్, ఎఐఎల్‌యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్రా శ్రీనివాసరావు గౌరవ అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు ప్రసంగిస్తూ.. అంతకు మునుపు ఆయన మిత్రుల దినోత్స వాన్ని పురస్కరించుకుని అభినందనలు తెలిపారు. మసాజంలో ఎటువంటి మిత్రులను కలిగుండాలి అన్న అంశంపై మహాభారతంలోని కథాంశాలను తీసుకుని విఫల మిత్రుత్వం, సఫల మిత్రుత్వం, సుఫల మిత్రుత్వం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో విజయనగరం లా కళాశాల ప్రిన్సి పాల్ రాఘవేంద్రాచారి, సీనియర్ న్యాయవాది హరినాథరెడ్డి, విజయ్‌కుమార్, బార్ కౌన్సిల్ జనరల్ సెక్రెటరీ వెంకట రాముడు, న్యాయ వాదులు రంగ నాయకులు, సిపి గౌడ సుదర్శన్, దరమ్ సింగ్, జూనియర్ న్యాయ వాది విఠల్‌రావు తదితరులు పాల్గొన్నారు.



జిల్లా ప్రిన్సిపాల్, సెషన్స్ జడ్జి జి.శ్రీనివాస్

# అన్ని బంధాల కన్నా స్నేహ బంధం గొప్పది - డా.అనంత మాలతి

అనంతపురం సిటీ, ఆగస్టు 6 ప్రభాతవార్త

అన్ని బంధాల కన్నా స్నేహ బంధం ఎంతో గొప్పదని డా.అనంత మాలతి కొనియాడారు. స్నేహితుల దినోత్సవాన్ని పురస్కరించుకుని నగరంలోని ఎస్ఎస్ ప్యారడైజ్‌లో అగోపా మహిళా సంఘం ఆధ్వర్యంలో స్నేహితుల దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డా.అనంత మాలతి హాజరయ్యారు. ఈ సందర్భంగా తమ స్నేహితుల చేతులు మీదుగా స్నేహితుల దినోత్సవ కేక్‌ను కట్ చేసి స్నేహితులకు తినిపించారు. ఈ సందర్భంగా డాక్టర్ అనంత మాలతి మాట్లాడుతూ.. మంచి స్నేహితులు ప్రతి ఒక్కరికీ ఉన్నా ఎంతో భరోసాగా ఉటుందన్నారు. తన కష్ట సుఖాలను పంచుకునే స్నేహితులు ఉన్నప్పుడు మనలో ఆత్మస్తైర్యం పెరుగుతుందన్నారు. స్నేహితులు ఇచ్చిన ధైర్యంతో ఉన్నత శిఖరాలకు అధిరోహించిన వారు ఎందరో ఉన్నారని పేర్కొన్నారు. స్నేహంలో చిన్నచిన్న మనస్పర్థలు వచ్చినా సర్దుకు పోవాలన్నారు. స్నేహితులు అందరి మధ్య స్నేహితుల దినోత్సవం జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. కార్యరకమంలో అత్యధికంగా మహిళలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్నేహితులందరికీ చిరు కానుకలను డా.అనంత మాలతి అందజేశారు. కార్యక్రమంలో పలువురు మహిళా నేతలు పాల్గొన్నారు.



స్నేహితులతో కలిసి కేక్ కట్ చేస్తున్న డా.అనంత మాలతి

# నీటి కోసం నిరీక్షణ ముదిరిపోతున్న వరినార్లు

## - మరమ్మత్తుకు నోచుకోని పిల్ల కాలువలు హెచ్ఎల్‌సి ఆయకట్టు - సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్

అనంతపురం, ఆగస్టు 6 ప్రభాతవార్త బ్యూరో

ఏళ్ల తరబడి అనంతపురం జిల్లా హెచ్ఎల్‌సి ఆయకట్టు పిల్ల కాలువలు మరమ్మత్తులకు నోచుకోవడం లేదని దీంతో పంటలు పండక రైతులు ఆందోళన చెందుతున్నారని సిపిఐ జిల్లా క ఆర్యదర్శి జాఫర్ పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం నీలం రాజశేఖర్‌రెడ్డి భవనంలో జరిగిన విలేకర్లసమావేశంలో ఆయన మాట్లాడారు. పిల్ల కాలువల్లో నీరు లేకపోవడంతో తుంగభద్ర ఎగువకాలువ కింద ఉన్న ఆయకట్టు రైతులు ఆందోళన చెందుతున్నారన్నారు. ఇప్పటికే 20 రోజులు ఆలస్యమైందని సకాలంలో నీరు రాకపోవడంతో రైతులు పరిస్థితి మరింత దయనీయంగా మారిందన్నారు. 105 కిలోమీటర్ వద్ద నుంచి బొమ్మనహాళ్, కణేకల్ మండలాలతోపాటు ఉరవకొండ మండలంలోని జిబిసి, వరకు 80 కిలో మీటర్ల పొడవునా కాలువగట్లు బలహీనంగా తయారయ్యాయని ఏకరువు పెట్టారు. ఆధునీకరణ పనులు చేపట్టక పోవడంతో కంప చెట్లు విపరీతంగా పెరిగి కాలువలన్నీ అద్వాన్న స్థితికి చేరుకున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. లేనిపక్షంలో సిపిఐ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటాలకు వెనుకాడమని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.



సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్

# అరెస్టును ఖండించిన రైతు సంఘం నేతలు

శింగనమల, ఆగస్టు 6 ప్రభాతవార్త

ఏపి రైతు సంఘం జిల్లా సమి తి ఆధ్వర్యంలో జల్లా వ్యాప్తంగా రైతుల ధర్నాకు ఛలో విజయ వాడకు తరలి వెళ్లకుండా పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడాన్ని ఆదివారం ఏపి రైతు సంఘం జిల్లాప్రధాన కార్యదర్శి డి.చిన్నప్ప యాదవ్ ఖండించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతుల సమస్యల పరిష్కారం కోసం శ్రాంతి యుతంగా విజయవాడ నగరంలోని ధర్నా చౌక్ వద్ద ధర్నా చేయడా నికి వెళ్తుంటే పోలీసులు అరెస్టు చేయడాన్ని వారు తీవ్రంగా ఖండిస్తున్నారు. ఇప్పటికైనా శాంతియుతంగా ఆలోచించి అరెస్టులను ఆపాలని వారు డిమాండ్ చేశారు.



చిన్నప్ప యాదవ్‌ను అరెస్టు చేసిన దృశ్యం

# ప్రజా కళాకారులందరికీ స్ఫూర్తి గద్దరన్న

అనంతపురం, ఆగస్టు 6 ప్రభాతవార్త బ్యూరో

తన కలం, గళంతో పీడిత ప్రజలకు అండగా ఉంటూ, ప్రజా ఉద్యమాలను ఉగ్రూతలూగిస్తూ దోపిడిదారులను గడగడలాడించి.. ప్రజా కళాకారులందరికీ స్ఫూర్తిగా నిలిచిన ప్రజా యుద్ధ నౌక కామ్రేడ్ గద్దరనన మరణం పీడిత ప్రజలకు, ప్రనజా ఉద్యమాలకు ఎంతో లోటు ఎస్‌కె చారిటబుల్ ట్రస్టు తరపున ప్రజాగాయకుడు లెనిన్‌బాబు ఒక ప్రకటనలో సంతాపం వ్యక్తం చేశారు. గద్దరన్న మరణాన్ని జీర్ణించుకోలేకపోతున్నామన్నారు. నేను బాల్యంలో ఉరవకొండలో చదువుకుంటున్న సందర్భంలో గద్దరన్న నేతృత్వంలో చాబాలలో నిర్వహించిన సాంస్కృతిక శిక్షణా శిభిరంలో గద్దర్ అన్న పాటలను విని ఎంతో స్ఫూర్తి పొందానన్నారు. 2007-2009లో నేను ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రజా నాట్య మండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఉన్న సమయంలో పలు సందర్భాలలో, సాంస్కృతిక వేదికల మీద గద్దర్ అన్నను కలిసినప్పుడు తనను ఎంతగానో ప్రోత్సహించే వారు అని వెల్లడించారు.

# నేడు కొండకమర్లలో గడపగడపకు మన ప్రభుత్వం

ఓబుళదేవరచెరువు, ఆగస్టు 6, ప్రభాతవార్త : నేడు(సోమవారం) కొండకమర్ల-1 సచివాలయ పరిధి లోని కొండకమర్ల ఎస్సీకాలనీలో జరిగే గడపగడ పకు మనప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కన్వీనర్ మద్దే రాజునాయుడు ఒక ప్రకటనలో తెలియచేశారు. పుట్టపర్తి శాసన సభ్యులు దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రతి గడపను సందర్శిస్తారన్నారు. ప్రభుత్వ పాలనపై ప్రజల అభిప్రాయంతో పాటు ఇంకా ఏవేని సమస్యలు ఉంటే వాటికి తక్షణ పరిష్కారం చూపు తారన్నారు. కనుక సచివాలయ కన్వీనర్లు, ఎంపిపి, జడ్పిటిసి, సర్పం చ్‌లు, ఎంపిటిసిలు, అధికారులు, వాలంటీర్లు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాజునాయుడు పేర్కొన్నారు.



ఎమ్మెల్యే దుద్దుకుంట

# చంద్రబాబునాయుడుపై దాడికి నిరసన వ్యక్తం చేసిన టీడీపీ నేతలు

అనంతపురం అర్బన్, ఆగస్టు 6 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపై వైసీపీ రౌడీ మూకలు రాళ్ల దాడి, నిన్నటి రోజున అనంతపురం జిల్లా వైసీపీ నాయకులు అందరూ కలిసి చంద్రబాబునాయుడు దిష్టి బొమ్మ తగలబెట్టడంపై అనంతపురం అర్బన్ మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరి పిలుపు మేరకు మహాత్మా గాంధీ విగ్రహం దగ్గర పసుపు నీళ్లతో శుద్ధి చేసి మహాత్మా గాంధీ విగ్రహానికి పాలాభిషేకం చేయడానికి వచ్చిన తెలుగుదేశం నాయకులను కార్యకర్తలను తెలుగు మహిళలను అడ్డుకున్న పోలీసులు, పోలీసులకు బెదరకుండా తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు నినాదాలు చేస్తూ అరెస్టులను కూడా లెక్క చేయకుండా ఖండించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం కుటుంబ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు తెలుగు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



నిరసన తెలియజేస్తున్న టీడీపీనేతలు

# ప్రజా గొంతుక మూగబోయింది

## - గద్దర్ మృతికి సంతాపం ప్రకటించిన పల్లె

ఓబుళదేవరచెరువు, ఆగస్టు 6, ప్రభాతవార్త : ఎన్నో ఉద్యమాలకు ఊపిరి పోసిన ప్రజా గొంతుక మూగబోయిందని, ప్రజా గాయకుడు గద్దర్ మృతి తెలుగు ప్రజలకు తీరని లోటు అని మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి సంతాపం ప్రకటించారు. హైదరాబాద్‌లోని అపోలో అసుపత్రిలో చికిత్స పొం దుతూ ఆదివారం సాయంత్రం గద్దర్ మృతి చెందారు. ప్రభాత వార్తతో పల్లె మాట్లాడుతూ ప్రజా గాయకుడు గద్దర్ ఉమ్మడి అనంతపురం జిల్లాలో అనగా రిన వర్గాలపై అధిపత్య పోరు కొనసా గుతున్న సమయంలో తన పాటల ద్వారా ప్రజ లను చైతన్యపరిచి పోరాట స్ఫూర్తిని నింపాడన్నారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించాడన్నారు. అయన మృతి తెలుగు ప్రజలకు తీరని లోటు అన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, ఆయన కుటుం బ సభ్యులకు ఆ భగవంతుని ఆశీస్సు లు ఉండాలని వేడుకుంటున్నానన్నారు.



మాజీ మంత్రి పల్లె